




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం




శుక్రవారం 6 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 75 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## స్థానిక ఎన్నికలకు..

# కేబినేట్ ఆమోదం

**నెలాఖరులోగా లేదా జూలైలో**
**స్థానిక ఎన్నికల నిర్వహణ**
**ఉద్యోగుల డిఎ తదితర**
**డిమాండ్లపై సానుకూలత**
**ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి**
**12 ఎకరాల భూమి**
**కేబినేట్‌లో పలు అంశాలపై**
**సుదీర్ఘ చర్చలు**



**హైదరాబాద్,జూన్5:**
స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలైఓ ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని

## మావోయిస్టులకు మరో

# భారీ ఎదురుదెబ్బ

**ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి**
**నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం**
**సింహచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన**



రాయ్‌పూర్,జూన్5: మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు-భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి.ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపుర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు- లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న

## 25 కోట్లమందిని పేదరికం నుంచి

# బయటపడేశాం

**ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కృషి**
**ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి**

**న్యూఢిల్లీ,జూన్5:**
పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి



## తొక్కిసలాట ఘటనపై సుమోటో

# కేసు నమోదు

**స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి**
**ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు**
**బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ**



**బెంగళూరు,జూన్5:**
చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్



## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

**నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటెల**
**9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు హాజరు**

**హైదరాబాద్,జూన్5:**
తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచారించేందుకు



## వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు

# నాటడం లక్ష్యం

**పర్యావరణ పరిరక్షణలో ఎపిని అగ్రగామిగా నిలబెడతాం**
**వచ్చే ఏడాదికల్లా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చేస్తాం**
**వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తాం**
**రాఖీ రోజున అన్నల నక్షాత్రానికి అనుగుణంగా విత్తనాల పంపిణీ**
**వనజీవి రామయ్య స్ఫూర్తిని మువలేము**
**పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు**
**పవన్ కళ్యాణ్‌తో కలసి మొక్కలు నాటిన బాబు**

**అమరావతి,జూన్5:**
వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ



# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి -టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ-ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ-కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ- సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు- బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## తొక్కిసలాట ఘటనపై సుమోటో

# కేసు నమోదు

అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజే కోర్టుకు వివరించారు. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టేరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు- తెరిచారా? అని కోర్టు ప్రశ్నించింది. మొత్తం గేట్లు- తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు నోటీ-సులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు. విచారణ అనంతరం వెల్లడిస్తామని సమాధానం చెప్పారు.

# నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్ కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన నుంచి ప్రారంభోత్సవం వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను శుక్రవారం కమిషన్ ముందు హాజరుకానున్నారు. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

# వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వనజీవి రామయ్యను చూశామని.. ఆయన లేకపోయినా ఇప్పుడు నల్లమల పరిరక్షణ కోసం అంకారావు కృషి చేస్తున్నారని అన్నారు. ఈరోజు ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోందని.. దీని పర్యావసానంగా ఇతర ప్రాంతాల్లో కూడా గ్రీన్ కవర్ పెరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి చెట్ల వల్ల ఉపయోగం తెలియదని.. వారికి చెట్లు నరకడం తప్ప చెట్లు పెట్టడం తెలియదని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వెళితే కింద రోడ్డుపై చెట్లు నరికేవారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తుంటే ఎక్కడైనా ఒక్క చెట్టు తాము నరుకుతున్నామా అని ప్రశ్నించారు. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే శాశ్వతంగా జైల్లో పెడతారన్నారు. చెట్లు నరికితే మనిషిని చంపినట్టే అని కొన్ని దేశాల్లో చట్టాలు కూడా ఉన్నాయన్నారు. నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 37 శాతం గ్రీన్ కవర్ రావాల్సి ఉందన్నారు. జీవితంలో 10 చెట్లు కంటే ఎక్కువ పెట్టి పెంచుతున్నవారు ఉన్నారని.. అసలు చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది అని సీఎం చంద్రబాబు నిలదీశారు. అందుకే ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. దీంతో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. పద్మశ్రీ వనజీవి రామయ్య నా వద్దకు ఎప్పుడు వచ్చినా.. మొక్క తీసుకుని వచ్చేవారు. ఆయన్ను అందరం స్మరించుకోవాల్సిన అవసరముంది. ఇవాళ 16 రకాల మొక్కలు నాటాం. మూడేళ్ల వరకు మనం మొక్కను కాపాడితే తర్వాత అదే పెరుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కూడా పర్యావరణ పరిరక్షణలో కీలకమైంది. స్వర్ణాంధ్ర అంటే కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాదు. ఆరోగ్యం, పర్యావరణాన్ని రక్షించుకోవడమూ అందులో భాగమే. నా మనసుకు బాగా దగ్గరగా ఉండే సబ్జెక్ట్ పర్యావరణ పరిరక్షణ అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది. మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి. కొందరు చికెన్ వ్యర్థాలను చేపల పెంపకంలో వాడుతున్నారు. చేపలకు చికెన్ వ్యర్థాలు వేస్తే... అనారోగ్య సమస్యలు వస్తాయి. స్వార్థంతో కాకుండా అందరం భావితరాల కోసం బతకాలి. రాయలసీమలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోంది. చెత్త నుంచి కూడా సంపద సృష్టించే మార్గాలు ఉన్నాయి. వరి వ్యర్థాల నుంచి కూడా బయో ఫ్యూయల్ తయారు చేసే అవకాశం ఉంది. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నాలను గతంలోనే ప్రారంభించాం. తెదేపా ప్రారంభించిన ప్రయత్నాలను గత వైకాపా ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసిందని చంద్రబాబు అన్నారు.రాఖీలు కట్టే చెల్లెమ్మలకు ఇకపై అన్న నక్షత్రం పేరుకు తగ్గట్టుగా విత్తనాలు ఇస్తామన్నారు. ఈ ఏడాదిలోనే ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చూడతామని తెలిపారు. నక్షత్రం చూసుకుని అన్నకు రాఖీ కడితే చెట్ల పెంపకానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఇంట్లో రూఫ్ టాప్ గార్డెన్ లేదా కిచెన్ గార్డెన్ ఏర్పాటు- చేసుకోవాలని సూచించారు. చేపలు, చికెన్, ఇళ్లలో నుంచి వచ్చే వేస్ట్‌తో రీసైక్లింగ్‌కు ఉపయోగిస్తామన్నారు. నల్లమల అడవుల్లో విలువైన మూలికలు ఉన్నాయన్నారు. ఎర్రచందనంతో పాటు- నల్లమల అడవులలో ఉన్న వనమూలికలనూ కాపాడుకోవాలని చెప్పుకొచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని.. వచ్చే మూడేళ్లలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు వస్తున్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి పూర్తిగా ప్లాస్టిక్‌ను నిషేధిస్తామన్నారు. 175 నియోజక వర్గాల్లో నగర వనాలు ఏర్పాటు- చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఇదే రోజు కోటి మొక్కలు నాటాలని సంకల్పం పెట్టుకున్నాం అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.. అమరావతి రాజధాని ప్రాంతం అనంతవరంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం అయింది. సభ ప్రాంగణంలో ఏర్పా-టైన స్టాళ్లను పరిశీలించారు సీఎం చంద్రబాబు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, కొంతమంది మంత్రులు అధికారులు కూడా స్టాళ్లు పరిశీలించారు.. స్టాల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు చంద్రబాబు, పవన్ కల్యాణ్... పర్యావరణ దినోత్సవానికి గుర్తుగా మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఇదే రోజు కోటి మొక్కలు నాటాలని సంకల్పం పెట్టుకున్నాం అన్నారు.. అడవుల్లో కార్చిచ్చు ఆపే ప్రయత్నాలు చేయాలన్న ఆయన.. అటవీ పరిరక్షణ సమితి ఉద్యమకారులు అంకారవు అడవుల పరిరక్షణకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు.. గతంలో ఇంటి అడ్రెస్ కావాలంటే అదిగో.. ఆ మర్రిచెట్టు పక్కవీధిలో అనేవారు.. ఇప్పుడు అసలు అలాంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ తలమానికంగా ఉండాలని ఆకాక్షించారు.. ఇక, అందరికి మనస్ఫూర్తిగా పర్యావరణ దినోత్సవం శు భాకాంక్షలు తెలిపారు.

# చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

### వారికోసం అక్కడక్కడా ఊయలలుఏర్పాటు చేసే యోచన
### మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం
### మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్,జూన్5**

త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. ÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు.1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ



కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

## 25 కోట్లమందిని పేదరికం నుంచి

# బయటపడేశాం

ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

# స్థానిక ఎన్నికలకు.. కేబినేట్ ఆమోదం

గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా..పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ- ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ- కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ

### అదే మనలను కాపాడుతుంది
### పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ముందుకు రావాలి
### సిఎం రేవంత్ రెడ్డి పిలుపు



హైదరాబాద్,జూన్5: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాలయం తరఫున ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుందని సీఎం స్పష్టంగా తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణగా ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని, దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు. సహజ వనరుల సంరక్షణకు ప్రతిసారీ ప్రభుత్వం కట్టు-బడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా ఓ ప్రకటనను విడుదల చేశారు. చెట్లను పెంచాలి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. మన ఆరోగ్యం కోసం కాదు, మన భవిష్యత్ తరాల భద్రత కోసమూ పర్యావరణాన్ని కాపాడాలని అంటూ ఆమె పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వన మహోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత ఏడాది అనుభవాల నేపథ్యంలో, ఈసారి మరింత విస్తృతంగా చెట్ల నాటే కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి సురేఖ అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.

# తొక్కిసలాట ఘనటపై పోలీసుల కేసు నమోదు

### దర్యాప్తును సిఐడికి అప్పగించిన ప్రభుత్వం
### ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశం



బెంగళూరుజూన్5: ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతి చెందిన ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనపై సమాచార హక్కు కార్యకర్త స్నేహమయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై కబ్బన్ పార్క్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్సీబీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్-టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ సహా తొక్కిసలాటతో సంబంధం ఉన్న పలువురిపై కేసు నమోదు చేసినట్లు- పోలీసులు వెల్లడించారు. నేరపూరిత నిర్లక్ష్యం కేసులో ఈ సంస్థలను నిందితులుగా పేర్కొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. మరోవైపు, ఈ కేసు దర్యాప్తును సీఐడీకి బదిలీ చేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు కోర్టుకు ఇచ్చిన స్టేటస్ రిపోర్టులో ఈ విషయాన్ని ప్రభుత్వం పేర్కొంది. సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఈ కేసును దర్యాప్తు చేస్తుందని తెలిపింది. తదుపరి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు- చేయాలన్న ఆదేశాలతో పాటు ఎఫ్ఐఆర్ కాపీని సీఐడీకి అప్పగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరుపుతున్నట్లు- ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటకు కారణాలేంటి? తలెత్తిన లోపాలు, జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించేందుకు డిప్యూటీ- కమిషనర్, బెంగళూరు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ 15 రోజుల్లోగా విచారణ చేస్తారని ప్రభుత్వం తెలిపింది. స్టేడియం వద్ద 2.5లక్షల మంది ప్రజలు గుమిగూడారని, బెంగళూరు నగర పోలీసుల నుంచి 1380 మంది సిబ్బంది, 13 కేఎస్ఆర్‌పీ ప్లాటూన్లు ని మోహరించి విస్తృత ఏర్పాట్లు- చేసినట్లు- ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. కానీ, జనం భారీగా తరలిరావడంతో పలు గేట్ల వద్ద తొక్కిసలాట జరిగి 11మంది మృతిచెందగా.. 56మంది గాయపడ్డారని తెలిపింది.క్షతగాత్రుల్లో 50మంది అవుట్ పేషెంట్లుగా చికిత్స పొందగా, మరో ఆరుగురికి ఇంకా చికిత్స కొనసాగుతున్నట్లు- పేర్కొంది. స్టేడియం వద్ద పోలీస్ సిబ్బందితో పాటు- మూడు అగ్నిమాపక వాహనాలు, రెండు అంబులెన్స్‌లు, రెండు డి-శ్వాట్ యూనిట్లు-, ఒక నీటి ట్యాంకర్, కమాండ్ కంట్రోల్ వాహనం మోహరించినట్లు ప్రభుత్వం తెలిపింది. మృతుల కుటు-ంబాలకు రూ.10లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం క్షతగాత్రులకు వైద్య ఖర్చులన్నింటినీ భరించినట్లు తెలిపింది. అలాగే, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సైతం మృతులకు రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇస్తామని హామీ ఇచ్చింది.

# ఇంటి నిర్మాణం కోసం లంచం డిమాండ్

### ఎసిబికి దొరికి పోయిన ఆర్ఐ

నిర్మల్,జూన్5: కొత్త ఇంటి నిర్మాణం కోసం అసెస్మెంట్ నెంబర్ కేటాయించడానికి సంబంధిత ఇంటి యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేసిన ఆర్ఐ ఎసిబికి దొరికిపోయాడు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న సంతోష్‌కుమార్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి షోయబులు ఇంటి నిర్మాణం కోసం యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేయడంతో సదరు వ్యక్తి ఎసిబిని సంప్రదించాడు. ఈ క్రమంలో కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా వారిద్దరిని ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.6 వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో లంచం అడగడం నేరమని అన్నారు. అరెస్టు చేసిన ఇద్దరిని శుక్రవారం కరీంనగర్ కోర్టు హాజరుపరిస్తామని పేర్కొన్నారు.

# రసాయనాలను వినియోగించండి - నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అనే అంశాలపై రైతులకు అవగాహన..

### కుర్నవల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4/ తల్లాడ (అక్షరంన్యూస్)

కుర్నవల్లి రైతు వేదిక, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అనే కార్యక్రమన్ని కృషి విజ్ఞాన కేంద్రం, వైరా వారు మరియు వ్యవసాయ శాఖ, ఖమ్మం జిల్లా వారి సహకారం తో సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కె. రవి కుమార్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి - సాగు ఖర్చును తగ్గించండి మరియు అవసరం మేరకు రసాయనాల ను వినియోగించండి - నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా డా. వి. చైతన్య, ఉద్యాన శాస్త్రవేత్త సాగు నీటిని ఆదా చేయండి - బావితరాలకు అందించండి మరియు చెట్లను పెంచండి - పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై వివరించారు. శ్రీమతి పి ఎస్ ఎమ్ ఫణిశ్రీ వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త పంట మార్పిడిని పాటించండి - సుస్థిర ఆదాయాన్ని పొందండి మరియు రసిదులను భద్రపరచండి- కష్టకాలం లో నష్ట పరిహారాన్ని పొందండి అనే అంశాల పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా, మండల పశు స%శీ%వర్ధక శాఖ అధికారి డా. ఎమ్. రాకేష్ పశు పోషణ లో పాటించవలసిన మెలకువల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన శాఖ అధికారి నగేష్ మాట్లాడుతూ రైతులకు పామ్ ఆయిల్ సాగు పై, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకం, సబ్సిడీ గురించి వివరించారు. రైతులు కూరగాయల పంటల సాగు వైపు
మొగ్గు చూపాలని ఉద్యాన శాఖ అందిస్తున్న ప్రోత్సాహకల గురించి వివరించారు.
ఈ కార్యక్రమం లో తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ మాట్లాడుతూ..



రైతులు పచ్చిరొట్ట విత్తనాలు వేసుకో వాలని, సేంద్రియ కార్బనం పెరిగే విధంగా యాజమాన్య పద్ధతులు పాటించలి అని మరియు విత్తనాలు కొనే టప్పుడు పాటించ వలసిన జాగ్రత్తల గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి త్రివేణి పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని వారి సందేహాలను శాస్త్రవేత్తలతో నివృత్తి చేసుకున్నారు.

# రైతుల భూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి..

### రైతుల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4/వైరా (అక్షరంన్యూస్)




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సభలో రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని, ధరణి పాస్ బుక్స్ లో వచ్చిన
రైతుల సర్వే నెంబర్లు తప్పులు తడకలను రెవెన్యూ సభలో సరిచేసి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ డిమాండ్ చేశారు. స్థానిక బోడేపూడి భవనంలో పార్టీ వైరా పట్టణ కమిటీ సమావేశం మచ్చ మణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సుంకర సుధాకర్ మాట్లాడుతూ జూన్ మూడో తేదీ నుండి 18 తేదీ వరకు వైరా మండలంలో జరుగుతున్న రెవెన్యూ సభలలో రైతుల భూ సమస్యలుపై దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దాదాపు 80 సంవత్సరాల నుండి దళితులు, పేదల సాగు స్వాధీనంలో ఉన్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, వాళ్లకు రైతు భరోసా, రైతు బీమా వర్తింపజేయాలని, రెవెన్యూ రికార్డుల్లో గాని భూమి స్వాధీనంలో గాని ఎటువంటి ఆధారాలు లేని నవాబులు, నాజూరుద్దీన్ వారసులం మేము అని వచ్చి రెవెన్యూ సభలో దరఖాస్తులు చేసుకుంటున్నా వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, సీలింగు అసైన్మెంట్ బంజారా, నవాబు నజూరుద్దీన్ పేర్లతో ఉన్న సాగు భూమి ప్రస్తుతం ఎవరు స్వాధీనంలో ఉంటే వాళ్లకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను రైతులకు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడు పథకాలు మార్చడం కాకుండా ఇప్పటికైనా నిర్దిష్టంగా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు.
ఈ సమావేశంలో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకులు బొంతు సమత, గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరరావు, సంక్రాంతి నరసయ్య, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి బత్తిరన్న, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, తోట కృష్ణవేణి, కామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన ఎందుకు కల్పించడం లేదు

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మే 5 అక్షరం న్యూస్:**
ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు ఇటువంటి పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండలంలో పలు పంటలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు వివరిస్తున్నారు. కానీ పురుగు మందులు వాడకంలో భూసారం తగ్గి ప్రకృతిలో పర్యావరణానికి మానవాళికి పశుపక్షాదులకు ముప్పు ఉందని తెలిసిన వాటిని వాడకుండా సేంద్రీయ ఎరువులపై అవగాహన ఎందుకు కల్పించడం లేదు అనే భావన ప్రస్తుతం ఉన్నటువంటి రైతులలో ప్రశ్నగానే మిగిలిపోతుంది తప్ప వాటికి సమాధానాలు దొరకడం లేదు వీటికి తోడుగా ప్రస్తుత మార్కెట్లో పత్తి విత్తనాలలో నకిలీ విత్తనాలు అధిక దిగుబడులు సాధించవచ్చునని పలు కంపెనీలు ఆయా గ్రామాలలోని దుకాణాలలో కానీ స్వయంగా గాని అమ్ముతూ రైతులను నట్టేట ముంచుతున్న వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం తమకు ఏమి తెలియనట్టు వ్యవహరిస్తున్నారని క్షేత్రస్థాయిలో అయా గ్రామాలలోని ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు చేస్తున్నారని పలువురు రైతులు విమర్శిస్తున్నారు. ఇటీవల రబీ సీజన్ కంటే ముందు 1010 అను విత్తనాలు అని చెప్పి రకరకాల కంపెనీలు వచ్చి రైతులు కొనుగోలు చేసి పంటలు పండించి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని పోయి అమ్మే సమయంలో ఇటువంటి వడ్లు గ్రేడియే కింద పోవు అని కామన్ కింద మిల్లర్లు దించుకుంటున్నారని చెప్పడంతో రైతులు గ్రిడియా కింద దుకాణదారులు మాకు అమ్మారని ఇప్పుడు మీరు కామన్ కింద తీసుకుంటే ఎట్లా అని వారించిన ఒక క్వింటాలుకు 20 రూపాయలు వందల మంది నష్టపోవాల్సి వచ్చిందని పంటలు ప్రారంభం కాకముందే విత్తనాలనుఆయా గ్రామాలలోని దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులు ఖచ్చితమైన తనిఖీలు చేసి ఉన్నట్లయితే రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడేది కాదని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఆయా గ్రామాల్లోని దుకాణాలలో ఫోటోలకు ఫోజులు ఇవ్వకుండా ఖచ్చితమైన తనిఖీలు చేసి రైతులకు సహాయపడతారని పలువురు కోరుకుంటున్నారు.



# ప్లాస్టిక్ వాడకం నిషేధం ప్రతి ఒక్కరు బట్ట సంచులను వాడాలి

### పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి టౌన్ జూన్ 05 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం రోజున మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి పట్టణ వ్యాపార వర్తక యజమానులతో ప్లాస్టిక్ కవర్లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై భాగ్యలక్ష్మీ టెక్నాలజీ ప్రయివేటు లిమిటెడ్ వారి ద్వార అవగాహన కార్యక్రమం నిర్వహించడాం జరిగింది ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం అనుగుణంగా పెద్దపల్లి పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించడం జరిగింది అని దయచేసి పట్టణ ప్రజలు నిత్యావసర సరుకులకు వచ్చేటప్పుడు బట్ట సంచులు వెంటతీసుకొని రావాలని అన్నారు భాగ్య లక్ష్మీ బయో ప్రయివేటు లిమిటెడ్ వారు ప్లాస్టిక్ రహిత సంచులు తయారీ చేయడం జరుగుతుంది అని అవే కాకుండ హాని కలగని బట్ట సంచులు వాడాలని అన్నారు ఈకార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు భాగ్యలక్ష్మి బయో టెక్నాలజీ ప్రయివేటు లిమిటెడ్ ఎండీ రాజకుమార్ రెడ్డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు





## సుధా కృష్ణయ్యకు నివాళులర్పించిన తల్లాడ మండలం పార్టీ నాయకులు...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి సుధా కృష్ణయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం మృతి చెందారు. గురువారం అ గ్రామంలో
దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణ రావు, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీను, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూక్య అంజయ్య, జమాల్, బుచ్చిబాబు, దుగ్గి దేవర రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4/తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన యరమల రామిరెడ్డి అచ్చమ్మ దంపతుల కుమారుడు మహేందర్ రెడ్డి వెడ్స్ శిరీష రెడ్డి వివాహం తల్లాడ లోని ఖమ్మం రూట్లో గల జీఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల
ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య హాజరై నూతన వధువు వరులను అక్షింతలు వేసి దీవించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మిత్రులు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, లక్ష్మీ రెడ్డి, శేషు, ప్రసాద్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాలాజీ నాయక్ మరణం జీర్ణించుకోలేనిది... మండల పార్టీ ప్రగాఢ సంతాపం...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4/తల్లాడ (అక్షరంన్యూస్)
భారతీయ జనతా పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు,అంజనాపురం గ్రామానికి చెందిన తేజావత్ బాలాజీ నాయక్ మరణం భారతీయ జనతా పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చల్లనాగులు, సీనియర్ పార్టీ నాయకులు ఆపతి వెంకట రామారావు అన్నారు. గత 30 సంవత్సరాలుగా పార్టీ జెండా పట్టుకుని, నేటి వరకు అదే పార్టీని నమ్ముకుని, అదే సిద్ధాంతాన్ని నమ్ముకుని ఆయన ముందుకు వెళ్లారని, కష్టకాలంలో పార్టీ వెన్నంటే ఆయన ఉన్నారని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని వారన్నారు. పార్టీలోకి నూతనంగా వచ్చిన కార్యకర్తలను తాను ప్రోత్సహించారని, వ్యక్తిగతంగా కూడా వారి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని ఆయన అన్నారు. గిరిజనుల్లో కూడా అనేక సమస్యల పరిష్కారానికి ఆయన నడుం కట్టారని, ఆయన లేని లోటు తీర్చలేనిదని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సానుభూతిని వ్యక్తం చేసిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు వాడవల్లి నాగేశ్వరరావు, గాదె కృష్ణారావు తదితరులు ఉన్నారు .

## ముఖ్యమంత్రిని కలిసిన ట్రైనీ ఐఏఎస్ లు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 05:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ని ఆయన నివాసంలో రఘునాథపల్లికి చెందిన 2024 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ కొయ్యడ ప్రణయ్ కుమార్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. హై ద్రాబాద్ లో ని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో శిక్షణ పొందుతున్న ఐఏఎస్ లు కొయ్యడ ప్రణయ్ కు మార్ తో పాటు సౌరభ్ శర్మ, సలోని చాబ్రా, హర్ష చౌదరి, కరోలిన్ చింగియాన్ మవాయి తదితరులు ఎంసీఆర్డైన్ఆర్డీ వైస్-చైర్పర్సన్ శాంతికుమారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ట్రైనీఐఏస్ ల ను ము ఖ్యమంత్రి అభినందించి వారికి బాధ్యతల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సిఎం సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ముఖ్య కార్యదర్శి శేషాద్రి. ఇంటిలిజన్స్ చీప్ శివధర్ రెడ్డి, కోర్సు డైరెక్టర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెసీసీ తేజవత్ శ్రీనివాసరావుకు నివాళులర్పించిన డిఆర్డిఏ పీడీ సన్యాసయ్య..



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 /వైరా అక్షరంన్యూస్**
వైరా మండల సమైక్యలో క్లస్టర్ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న తేజవత్ శ్రీనివాసరావు మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం ఆయన భౌతిక కాయానికి ఖమ్మం డిఆర్డిఏ పీడీ సన్యాశయ్య హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం నుండి వచ్చిన 30 వేల నగదును కుటుంబానికి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాసరావు మృతి బాధాకరమని, ప్రభుత్వం ద్వారా వచ్చే సౌకర్యాలను ఆ కుటుంబానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నివాళులర్పించిన వారిలో డీసీఎం దర్గయ్య, ఐబీఏపీఎం రాజేష్, హెచ్ఆర్ ఏపీఎం కిరణ్ రాయి, వైరా మండల ఏపిఎం చిన్న వెంకటేశ్వర్లు, కే శ్యామ్ కుమార్, వెంకట రామారావు, తిరుమలలో శ్రీనివాసరావు, వైరా మండల సీసీలు, గ్రామ దీపికలు ఉన్నారు.

## సిఎం నిధి నిరుపేద లకు వరం



మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జూన్ 5 (అక్షరం న్యూస్) కొత్త గూడ మండలం లోని ఐలబోయిన సుమలత భర్త లక్ష్మీనారాయణ కుమారుడికి ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రి లో చేరి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బితెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణభీవృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులుబి డా"ధనసరి అనసూయ సీతక్క కి విన్నవించగా తక్షణమే సీఎం సహాయ నీది నుంచి చెక్కులను ఇప్పించటం జరిగిందని అట్టి యొక్క చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో. ముస్మీ గ్రామపంచాయితీ యువ నాయకులు బానోత్ దేవేందర్ నాయక్ గురువారం రోజు ముస్మీ గ్రామంలో బాధితులకు సీఎం రిలీఫ్ పండ్ కింద 13500 చెక్ ను అందించారు ఈ కార్యక్రమం లో పూలసం నర్సయ్య ఈసం బుచ్చిరాములు కల్తీ సంపత్ రావు మొదలగు వారు పాల్గొన్నారు

# భూభారతి రెవెన్యూ చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి...

### భూభారతి రెవెన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న... మాజీ జెడ్పిటిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 (అక్షరంన్యూస్)

తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి
ధరణి స్థానంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక అధ్యయనాలు, సమీక్షలు జరిపి కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం రైతుల భూవివాదాల పరిష్కారానికి, మరియు ఈ చట్టం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.

గురువారం కామేపల్లి మండలం బండిపాడు రాయి గూడెం రిక్కితండ రెవిన్యూ పరిధిలో జరిగిన భూభారతి రెవిన్యూ చట్టం అవగాహన సదస్సు లో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ

గత ప్రభుత్వం రైతుల సమస్యల కొరకు తీసుకువచ్చిన ధరణి చట్టం లో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటి స్థానంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి, కొత్తగా భూభారతి చట్టాన్ని తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి తీసుకొచ్చిందని, దీనివలన భూ వివాదాలు సులభంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి, కొన్ని దశాబ్దాలుగా పెండింగులో ఉన్న గ్రామకంఠం సమస్యలు కూడా ఈ చట్టంతో శాశ్వతంగా తీరనున్నాయని, పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల సమస్యలు పరిష్కరించి క్రమబద్ధీకరించడం జరుగుతుందని, ప్రతి వ్యక్తికి ఉన్నట్లే వారి భూమికి ఆధార్ నెంబర్ లాగా భూధార్ నెంబర్ కేటాయిస్తారని, కొత్త పాస్ బుక్కులు జారీ చేస్తారని, ప్రతి సర్వేనెంబర్ కు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి ప్రతి నెంబర్ కు గూగుల్ మ్యాప్ ద్వారా ట్యాగింగ్ వేసి భూమి సరిహద్దుల్ని కూడా నిర్ణయించే అవకాశం ఉందని, దీనివలన భూమి ఆక్రమించబడటం గానీ, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడం గాని కి కూడా ఎలాంటి అవకాశం ఉండదని చట్టం యొక్క ప్రయోజనాలను వివరించారు. మీ దగ్గరకు వచ్చిన అధికారులకు భూమికి ఎలాంటి సమస్యలు ఉన్నా దరఖాస్తులు ఇవ్వాలని, పరిష్కారం కేవలం 60 రోజులలో లభిస్తుందని, గతంలో



ఏర్పడిన ధరణి చట్టం కొంతమందికే ప్రయోజనం చేకూర్చిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం పారదర్శకంగా, శాశ్వత సమస్యలకు పరిష్కారం చూపిస్తుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రఫీయుద్దీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విజయ, జూనియర్ అసిస్టెంట్ శ్యామ్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ కన్నమాల శ్రీను, రైతులు గుగులోతు రవి ఉబ్బని నాగార్జున చిన్న పోయిన కృష్ణ సత్తి చిట్టిబాబు, ఉబ్బని ప్రసాదు చిన్న పోయిన సత్యం కానబోయిన వెంకట్ రాములు శివుడు తదితర రైతులు పాల్గొన్నారు.

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా యాదగిరి




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూన్05: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని ఖిలాషాపూర్ కు చెందిన కావటి యాదగిరి రెండవ సారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కావటి యాదగిరి మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకిత భావంతో కృషి చేస్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఐఎన్టియుసి పదవులకు బండారి కనుకయ్య రాజీనామా



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి రామగుండం ఉద్యోగి ఐ ఎన్ టియు సి ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ అడ్వైజర్ బండారి కనుకయ్య ఐఎన్టిసి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా పత్రాన్ని ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి చీఫ్ వైస్ ప్రెసిడెంట్ బాబర్ సలీం పాషాకు పంపించారు. ఇంతకాలం తనకు చేదోడువాదోడుగా నిలిచిన ఐఎన్టీయూసీ నాయకులు కార్యవర్గానికి అయిన కృతజ్ఞతలు తెలిపారు. ఐఎన్టీయూసీ లో తనకి ఎంతో ప్రోత్సాహం అందించిన బాబర్ సలీం పాషా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన చెప్పారు. ఆల్ ఇండియా ఎన్ టి పి సి వర్కర్స్ ఫెడరేషన్కు ఉపాధ్యక్షుడిగా పనిచేసి నా బండారి కనకయ్య తన రాజీనామాను ఆమోదించాల్సిందిగా కోరారు.

## బాలాజీ నాయక్ పార్థివ దేహాన్ని సందర్శించి.. ఘన నివాళులర్పించిన..ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి తేజావత్ బాలాజీ నాయక్ అకాల మరణం చెందాడని తెలుసుకున్న ఎల్ హెచ్ పి ఎస్
రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు దశరథ నాయక్ భౌతిక గాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి ఎల్ హెచ్ పి ఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణ నాయక్. పెనుబల్లి మండల అధ్యక్షులు పండు నాయక్. తల్లాడ మండల అధ్యక్షుడు రవి నాయ క్ కల్లూరు మండల అధ్యక్షులు.నందు నాయక్. సాయి నాయక్ గణేష్ నాయక్. అవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన సకల సౌకర్యాలు ఏర్పాటు..**
**ప్రభుత్వ విద్యపై నమ్మకం కల్గించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి..**
**నారపనేనిపల్లి పాఠశాల పిల్లల రవాణకు సెవెన్ సీటర్ ఆటో ఏర్పాటు**
**.వైరా మండలం నారపనేని పల్లి గ్రామంలోని ఎంపి.యూ.పి.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ వైరా/ జూన్ 5 (అక్షరంన్యూస్)

ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు మెరుగ్గా ఉన్నాయని, ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంచి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం వైరా మండలం నారపనేని పల్లి గ్రామంలోని ఎంపి.యూ.పి.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి పాఠశాలలో అవసరమైన మౌళిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించడం జరిగిందని, ప్రస్తుత సంవత్సరం కనీసం బడి బాట కార్యక్రమంలో మరో 20 మంది విద్యార్థులు నమోదయ్యేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.

గ్రామంలో రిజిస్టర్ ప్రకారం పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లలు 56 వరకు ఉంటారని, వీరిలో ఈ సంవత్సరం కనీసం 20 మంది ప్రభుత్వ పాఠశాలకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రజలలో విశ్వాసం పెంచాలని అన్నారు. ౹న పూర్వీకులు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, వారు గొప్ప స్థాయికి ఎదిగారని, మారుతున్న కాలంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఏర్పాటు చేశామని అన్నారు. పిల్లలను పాఠశాలలకు తరలించడం కోసం 7 సీటర్ ఆటో లను ఉదయం, సాయంత్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 6 నెలల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుందని అన్నారు. కోతుల సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓను ఆదేశించారు. పాఠశాలల్లో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ ల్యాబ్ లను వారం రోజులలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉంటే, ప్రైవేట్ పాఠశాలల్లో ఆ సంఖ్య కేవలం 92 మాత్రమేనని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నామని, మన దగ్గర నాణ్యమైన, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో బడి బాట కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలు వివరించారు. ఖమ్మం జిల్లాలో తక్కువ విద్యార్థుల సంఖ్య ఉన్న 60 ప్రభుత్వ పాఠశాలలపై ఫోకస్ చేస్తూ ప్రజలలో నమ్మకం మళ్లీ తీసుకుని వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు.తల్లి తండ్రులు ఒకసారి వచ్చి పాఠశాలలను చూస్తే తప్పనిసరిగా వారి అభిప్రాయం మారుతుందని, ప్రభుత్వ పాఠశాలలను నమ్మి పిల్లలను జాయిన్ చేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఉమ, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అనూష, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు..

**ప్రజా సేవలో ఏడాది పూర్తి సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం నిర్వహణ ...**
**అన్నదాన కార్యక్రమం, ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ..యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**
**హాజరైన ..డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల, మేయర్,**
**కాంగ్రెస్ నేతలు రాయల, మద్దినేని స్వర్ణకుమారి,**
**దయాకర్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం:పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఘన విజయం సాధించి ప్రజాసేవలో ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా.. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా తొలుత భారీ కేకును కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కట్ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పార్టీ రాష్ట్ర నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మేయర్ పునుకొల్లు నీరజ, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యతో కలిసి ప్రసంగించారు. ప్రజా సేవలో ఎంపీ గారి శైలి ఎంతో ప్రత్యేకమని.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జిల్లా చరిత్రలో ఎవరికీ దక్కనంత అఖండ మెజారిటీతో గెలుపొంది.. ప్రణాళికా ప్రకారం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని వివరించారు. ఆ తర్వాత 500 మందికి అన్నదానం చేశారు.
లి50 మందికి పైగా రక్తదానం..లి
తలసేమియా వ్యాధిగ్రస్త చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తొలుత కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రక్తదానం చేయడంతో శిబిరం ప్రారంభమైంది. మొత్తం 50 మందికి పైగా రక్తదానం చేశారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, సిబ్బంది సేకరించి ధన్యవాదాలు తెలిపారు.
లియూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..లి
యువజన కాంగ్రెస్ బాధ్యులు కే.క్రాంతి, బానోత్ కిరణ్ ఆధ్వర్యంలో నగరంలోని కాలువొడ్డు నుంచి.. గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.
లిఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు..లిఎంపీ రఘురాం రెడ్డి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు.. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారంతా..కృతజ్ఞతలు తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో..:లి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, లింగాల రవికుమార్, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పాలేరు, మధిర, ఖమ్మం, సత్తుపల్లి, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, టీపీసీ సభ్యులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దందాన్ని అరికట్టాలి..

**ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి..**
**ప్రభుత్వ పాఠశాల లో మౌలిక సదుపాయాలు కల్పించాలి..**
**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ సూపర్డెంట్ కి వినతి..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 (అక్షరంన్యూస్)

ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు
చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్
చేశారు. స్థానిక ఖమ్మం గురువారం
అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ సూపర్డెంట్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా. ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పర్మిషన్స్ లేకపోయినా అడ్మిషన్లు చేస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నాయి. అన్నారు విద్యా సంవత్సరం ప్రారంభం కాకుండానే కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో మా కళాశాలలో అడ్మిషన్లు అయిపోయాయని బోర్డు పెట్టడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించాలని తల్లిదండ్రుల ఆశను ఆశరాగ మలుచుకొని ఫీజులు దోపిడీకి
పురికలుపుతున్నారు అన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి అన్నారు




జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల సంఖ్యకునుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలలు సకాలంలో పాఠ్యపుస్తకాలు మరియు శిథిలా వస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఖమ్మం జిల్లా సమితి కోరుతుంది. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి లు షేక్ నాగులమేరా శివ నాయక్. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మీషన్లకు దరఖాస్తులు..

### ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ శర్మ

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 5( అక్షరంన్యూస్)

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ శర్మ గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, మద్దులపల్లి గ్రామంలోని ఎస్.బి.సి.ఇ కాంప్లెక్స్ లో గల ఖమ్మం సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను బి.ఏ, బి.కాం, బి.ఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులో(ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాల కోసం అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ శర్మ తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహింపబడిన ఇంటర్మీడియెట్(10ం2) పరీక్ష 2025 లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. గ్రామీణ ప్రాంత అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000, పట్టణ ప్రాంత అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.2,00,000 మించకుండా ఉండాలని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో 'బి.ఏ' లో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, 'బి.కాం' లో కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ ఎనలిటిక్స్, 'బి.ఎస్సీ' లో ఎంపిసి, ఎంపిసిఎస్, ఎంఎస్సిఎస్, ఎంబిజెడ్సి, బి.జెడ్.సి కోర్సులు అందుబాటులో ఉన్నాయని కాగా ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం కింద ఉపాధి అవకాశాలు గల కోర్సులను సైతం ఎంపిక చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తునకు పదవ తరగతి మార్కుల మెమో (అటెస్టెడ్), ఇంటర్మీడియెట్ మార్కుల మెమో (అటెస్టెడ్), అదేవిధంగా జనవరి 1, 2025 తర్వాత తహసీల్దార్ చే పొందిన ఆదాయ, కుల ధ్రువీకరణపత్రం లు, ఐదు పాస్ పోర్ట్ ఫోటోలు జతపరిచి జూన్ 23, 2025 సాయంత్రం 4 గంటల లోగా కళాశాలలో అందజేయాలన్నారు.
అడ్మిషన్లు పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన,
రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను అనుసరించి ఇవ్వబడుతాయన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యనందిస్తున్నాయని అడ్మిషన్ పొందిన విద్యార్థికి ఉచిత పౌష్టికాహారం, వసతి, పుస్తకాలు, స్టేషనరీ, దుస్తులు సొసైటీ సమకూరుస్తుందని,
డిగ్రీ అనంతరం ప్లేస్మెంట్ అవకాశాలు కూడా కల్పిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.



## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ప్రారంభం

.... హాజరైన ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 5 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి గ్రూపుకి కేటాయించిన క్యాంటిన్ ను స్థానిక నాయకులతో, ఆసుపత్రి అధికారులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆసుపత్రి కి వచ్చి వెళ్లే ప్రజల కోసం, రోగుల కోసం ప్రభుత్వ ప్రోత్సహంతొని ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీతొని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా క్యాంటిన్ ను ప్రారంభించుకోవడం జరిగింది.. మహిళలకు జీవనోపాధి కల్పించడంకోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. మహిళా గ్రూపుల ద్వారా మహిళలకు సేవా చేసే అవకాశం రావడం చాలా గర్వకారణం అందరి సహకారంతో ఈ మహిళా క్యాంటిన్ ముందు ముందు కూడా మంచి పురోగతి సాధించాలని ఎమ్మెల్యే గారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,ఆసుపత్రి జిల్లా సూపరింటెండెంట్ శ్రీధర్,డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి





**ఓదెల /పెద్దపల్లి 05 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలము కొలనూరు గ్రామ పంచాయతీని రికార్డులను ఆకస్మికముగా తనఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అనంతరం గ్రామ లో ,స్మశాన వాటిక, నర్సరీ మరియు సిగ్రీగెషన్ షెడ్డు ను తనఖీ చేసినారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కను నాటారు ఈ సందర్భముగా డి. పి. ఓ విర బుచ్చయ్య మాట్లాడుతూ నిత్యం గ్రామములో పారిశుధ్య కార్యక్రమము చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని అలాగే నియమ నిబంధనల ప్రకారము రికార్డులలో ప్రతి విషయాన్ని పొందుపరచాలని తెలిపారు ఈ కార్యక్రమములో శ యం. డి. షబ్బీర్ పాష, కె శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి



**పెద్దపల్లి రూరల్ జూన్ 5 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి నర్సయ్య పాడి రైతు యొక్క బర్రె ఇంటి నివాసం దగ్గర ఏర్పరిచిన మినీ ట్రాన్స్ఫార్మర్ యొక్క సపోర్టు వైర్ కు విద్యుత్ రావడం వల్ల బర్రె కరెంటు షాక్ తో మరణించింది. దీనివల్ల రైతు తీవ్రంగా నష్టపోయాడు గేద యొక్క విలువ సుమారు 80 వేల వరకు ఉంటుంది అని రైతు వాపోయాడు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాలి

### - జడ్జి దుర్గం గణేష్

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జూన్ 5, అక్షరం న్యూస్.**

పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరీ బాధ్యతని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు కోసం మొక్కలను నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. అనంతరం న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏ.జీ.పీ దూడం ఆంజనేయులతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన నుంచే మార్పు ప్రారంభం కావాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**కలెక్టరేట్ ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తూ వాటి డిస్పోజల్ పకడ్బందీగా చేయాలి**

**పర్యావరణ దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఏక్ పెడ్ మాకేనామ్ కార్యక్రమంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్-05 అక్షరం న్యూస్**

సమాజంలో మనం ఆశిస్తున్న మార్పు మన నుంచే ప్రారంభం కావాలని, మనం ముందు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో డీసీపీ కరుణాకర్, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ,లి ప్రతి వ్యక్తి తన తల్లి పేరిట మొక్కలు నాటాలని తద్వారా ఉష్ణోగ్రతను తగ్గించుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కార్యాలయ ఆవరణలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మనం వినియోగించిన ప్లాస్టిక్ చెత్త సెగ్రిగేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకం నివారించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయాలని, ప్రజలలో మనం ఆశిస్తున్న మార్పు మనం ప్రారంభం కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ఆవరణలో ప్లాస్టిక్ ఏరి వేత కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి శివయ్య, అటవీ శాఖ సిబ్బంది,జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## -ఆర్జీ-3, ఎపిఎ జియం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 05 అక్షరం న్యూస్:**

పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.జూన్-5, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని జి.యం. కార్యాలయం నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా ముందుగా పర్యావరణ విభాగాధిపతి పి.రాజారెడ్డి ఉద్యోగులందరితో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉద్యోగులందరిలో అవగాహన కల్పించడం కోసం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐ.ఆర్.ఎస్. సందేశంతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించి ఉద్యోగులందరికీ అందచేయడమే కాకుండా చదివి వినిపించారు. తదుపరి ప్లాస్టిక్ వినియోగం తగ్గించడంలో భాగంగా అవగాహన కోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారు పంపిణీ చేసిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతీ సంవత్సరం ఒక ప్రధాన సమస్యపై ప్రపంచ దేశాలన్నీ దృష్టి సారించడం జరుగుతుందని, ఈ సంవత్సరం "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" అనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు.

కేంద్ర పర్యావరణ,అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ వారు "ఒక దేశం ఒకే లక్ష్యంబీ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి" అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. పర్యావరణ సంరక్షణలో వ్యక్తి గత చర్యలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ వారి ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన మిషన్ లైఫ్ కార్యకలాపాలలో భాగంగా సామూహికంగా చెట్ల పెంపకం, ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ వ్యర్థాలు పూర్తిగా తగ్గించడం, బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తువులు మరియు ప్రత్యామ్నాయ పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాటన్ లేదా జనపనార సంచులను వాడటం, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా కాగితపు వస్తువులను వాడటం, ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం తగ్గించడం లాంటి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మనం జరుపుకుంటున్నటువంటి ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో సుస్థిరమైన పర్యావరణ విధానాలకు మద్దతు ఇవ్వడానికి మరియు పర్యావరణ సారథ్య సంస్కృతిని పెంపొందించడానికి కట్టుబడి ఉండాలని, మనమంతా కలిసి పర్యావరణ హితానికి కృషి చేస్తేనే రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన భవిష్యత్తుని అందించగల్గుతామని అన్నారు. అనంతరం సెక్యూరిటీ కార్యాలయ ప్రాంగణంలో అధికారులు, ఉద్యోగులు మొక్కలు నాటారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం నాయకులు కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి శ్రీకాంత్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బి.వి.సత్యనారాయణ, అటవీ విభాగాధిపతి కళ్యాణ్, విభాగాధిపతులు భానుప్రసాద్, సుదర్శనం, జనార్ధన్ రెడ్డి, రాజేంద్ర కుమార్, ఐలయ్య, రాజేశ్వరి, షబ్బిరుద్దీన్, గుర్రం శ్రీహరి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# 10 రోజుల ముందే పంటలు వేసుకోవాలి

## - మంథని వ్యవసాయ సంచాలకులు అంజని



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 05 అక్షరం న్యూస్:**

ఏప్రిల్ మే నెలలో వచ్చే వర్షాలు మరియు వడగళ్ల నుండి పంటను కాపాడుకోవడానికి ఈ వర్షాకాలం సీజన్లో పది రోజుల ముందుగానే పంటలు వేసుకోవాలని

మంథని వ్యవసాయ సంచాలకులు అంజని, రామగిరి మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. గురువారం వికసిత కృషి సంకల్ప అభియాన్ మరియు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని రామగిరి మండలంలోని కల్వచర్ల, బేగంపేట, సుందిళ్ల గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మంథని అంజని, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మాట్లాడుతూ కలెక్టర్ సూచన లకు అనుగుణంగా వరి పంట ను 10 రోజుల ముందుగానే వేసుకోవాలని సూచించడం జరిగింది. దీని ద్వారా ఏప్రిల్ మే నెలలో వచ్చే వర్షాలు మరియు వడగళ్ల నుండి రైతులు పండను కాపాడుకోవచ్చు అని తెలుపడం జరిగింది. అదేవిధంగా కల్వచర్ల గ్రామంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయం చేయడం మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని పొందే అవకాశం ఉందని తెలపడం జరిగింది. అంతేకాకుండా భూ నేల సారం సాంద్రత పెంచి రాబోవు తరాలకు మంచి భూమిని,ఆరోగ్యాన్ని అందించే అవకాశం ఉందని తెలపడం జరిగింది. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వరి , ఆయిల్ పామ్ పత్తిలో వచ్చే సమస్యల గురించి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెవికె రామగిరి జిల్లా శాస్త్రవేత్తలు శ్రీనివాస్, కిరణ్ ,వెంకన్న,ఏ ఈ ఓ లు అరవింద్ నవీన్ మౌనిక, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వి వెరిఫికేషన్ లో పెరిగిన మార్కులతో జిల్లాలో రెండో స్థానం సాధించిన విద్యార్థిని

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 05 అక్షరం న్యూస్:**




రామగిరి మండలంలోని వాణి సెకండరీ పాఠశాలలో చదివిన విద్యార్థిని సిరిపురం వర్షిత మే 2025 పదో తరగతి ఫలితాలలో 567 మార్కులు సాధించింది. మార్కులు తక్కువ వచ్చినయని బాధపడి మళ్లీ రీ వెరిఫికేషన్ కి అప్లై చేస్తే తెలుగు పార్ట్- బి పేపర్ కౌంట్ చేయలేదు ఎగ్జామ్ బోర్డ్ వారు పేపర్ రీ వెరిఫికేషన్ చేసి 20 మార్కులు కలిపి శుక్రవారం బోర్డు నుంచి లెటర్ పంపించడం జరిగింది. దీనితో వర్షిత 587 మార్కులతో పెద్దపెల్లి జిల్లా స్థాయిలోనే రెండో స్థానం సాధించింది. అత్యధిక మార్కులు సాధించిన వర్షితను వాణి పాఠశాల చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ ప్రశాంత్ రెడ్డి, పిఈటి తిరుపతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి ఆర్థిక సహాయం అందజేత.. గూడెపు జనార్దన్ రెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూన్ 5 అక్షరం న్యూస్:**

అంజలి సాయి కిరణ్ వివాహ మహోత్సవంలో మీర్జంపేట మాజీ ఎంపీటీసీ గూడెపు జనార్దన్ రెడ్డి, సుమతి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు చిన్నతనంలో తల్లిని కోల్పోయిన నరెడ్ల కొమురయ్య రాధా గార్ల కుమార్తె అంజలి వివాహము జరిపించినటువంటి మేనమామ పులి రమేష్ ప్రశాంతి ఆర్థిక సహాయం అనంతరం వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గూడెపు జనార్దన్ రెడ్డి,సుమతి, ఖడ్గం శ్రీనివాస్, అన్నయ్యలు కీర్తి,రాజు, నరెడ్ల రాకేష్, బుర్క రాకేష్, పటేల్ పాల్గొన్నారు

# పెద్దపల్లి జిల్లాలో కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి రూరల్ జూన్ 5 అక్షరం న్యూస్**
రామగుండం ముద్దుబిడ్డ,తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్, పెద్దపల్లి జిల్లాలోని రాగినేడు గ్రామంలోని శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణ కర్త, సీనియర్ రాజకీయ నాయకులు, మితభాషి, సౌమ్యులు, అందరివాడు శ్రీ కోలేటి దామోదర్ జూన్ 5 జన్మదినోత్సవ శుభాకాంక్షలుతెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు కలిసి బిఆర్ఎస్ పార్టీ రజిత వేడుకల్లో భాగంగా అమెరికాలోని డల్లాస్ లో కోలేటి దామోదర్ పాలుపంచుకుంటున్నారు...ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు..మిత్రులు.. శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 05 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం బేగంపేట గ్రామంలో గోవిందుల సరిత-రమేష్ ల కూతురు గోవిందుల సాత్విక -రాజ్ కుమార్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్. ఈ కార్యక్రమంలో రామగిరి మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లె రామ్మూర్తి , తీగల సమ్మయ్య, ఖండే పోషం , ఉయ్యాల కుమార్, బేగంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల కుమార్ , శ్రీధర్ల రమేష్ , శ్రీధర్ల ప్రసాద్, బొజ్జ శ్రీనివాస్, గంధం రమేష్ , శ్రీరాముల కుమార్ యాదవ్ , బుర్ర సతీష్, కొత్తూరి మోహన్ , సుద్దాల కిరణ్, బొంతల సదానందం, రంగం దశరథం , కందుకూరి శ్యామ్, మెకానిక్ చందు, నవాబ్ పేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోడ్డ కుమార్ ,రామినేని రవి, గోవిందుల రమేష్ కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

# ఆపదలో మేము సైతం చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి 25 వేల ఆర్థిక సాయం



**ఓదెల/పెద్దపల్లి జూన్ 05(అక్షరం న్యూస్)**
ఆపదలో మేము సైతం అన్న చిన్ననాటి స్నేహితులు బాల్యమిత్రుడు మరణంతో కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు తమతో పాటు చదువుకున్న మిత్రుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి విద్యార్థులు గురువారం 25000 ఆర్థిక సహాయం అందజేశారుస్థానిక వివరాల్లోకి వెళ్తేపొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో వారితోపాటు విద్యను అభ్యసించిన ఎనగందుల రాజు ఇటీవల కాల శ్రీరాంపూర్ మండల%శీ% మల్లయ్య పల్లె గ్రామంలో గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బాల్యంలో రాజు తో చదువుకున్న మిత్రులందరూ రాజు కుమార్తె పేరు మీద ఉన్నత చదువులు కొరకు రూ. 25000 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిదుల రవీ గుండ్లపల్లి శ్రీనివాస్ వంగ కుమార్ గడ్డం ఉపేందర్ ఐలయ్య రవి పాల్గొన్నారు

# గోదావరిఖని కోర్ట్‌లో పర్యావరణ ర్యాలీ




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యం లో గురువారం గోదావరిఖని లో పర్యా వరణ ర్యాలీ నిర్వహించారు .ఈ ర్యాలీ ని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్.టీ.శ్రీనివాస రావు ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత అని ,ఈ మేరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు .ఇక్కడ 2 వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ,కోర్ట్ పాలనాధికారి శ్రీనివాస రాజు,సూపరిండెంట్ శ్రీధర్,న్యాయవాదులు గుజ్జేటి సత్యనారాయణ ,పసుల రాము ,లావణ్య పాల్గొన్నారు. గోదావరిఖని కోర్టు నుంచి వివిధ ఏరియాలలో ఈ ర్యాలీ కొనసాగింది. పలువురు లాయర్లు కోర్టు సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -బడిబాట కార్యక్రమం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి , జూన్-05 అక్షరం న్యూస్:**
ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో ఉన్న 10 కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, 7 ఆదర్శ పాఠశాలలు, 361 ప్రాథమిక పాఠశాలలో, 83 అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 104 ప్రభుత్వఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పరిధిలో విద్యా అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. బడి బాట కార్యక్రమం ద్వారా జూన్ 6 నుంచి జూన్ 19 వరకు ప్రభుత్వ పరిధిలో నడిచే వివిధ రకాల విద్యా సంస్థలో పిల్లలను జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో బడి బాట కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం బడిబాట కార్యక్రమం ద్వారా 2099 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నామని తెలిపారు. 10,186 మంది నిరక్షరాస్యులను ఉల్లాస్ కార్యక్రమం కింద రిజిస్ట్రేషన్ చేసి వారికి విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.3 నుంచి 14 సంవత్సరాలు వరకు వయసు ఉన్నవారు తప్పనిసరిగా పాఠశాలల్లో అడ్మిషన్ తీసుకోవాలని, ఆరోగ్య కారణాల వల్ల తీసుకోలేని పక్షంలో ఓపెన్ టెన్త్ పరీక్షలు రాయించాలని అన్నారు. 15 సంవత్సరాల వయసు ఉన్న వారిచే ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే పిల్లలకు నాణ్యమైన విద్య బోధన అందుతుందని, ప్రభుత్వం ఇటీవల ఖాళీలను సైతం భర్తీ చేసిందని, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా అవసరమైన మౌలిక వస్తువులు కల్పించామని, విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు.స్వశక్తి సహాయక సంఘాల సమావేశాల్లో కూడా బడిబాట గురించి చర్చించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 12 న జరిగే సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గత సంవత్సరం హాజర శాతం అధికంగా ఉన్న విద్యార్థుల, మంచి ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ను పాఠశాల ప్రారంభం సందర్భంగా సన్మానించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల లక్ష్యాలు తల్లిదండ్రులకు స్పష్టంగా తెలిసేలా ముందు రోజే తెలియజేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జెడ్ పి సి ఓ. నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, జి సి డి వో కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు పొంచి ఉన్న కరెంటు ముప్పు పట్టించుకోని అధికారులు





**ఓదెల/ పెద్దపల్లి జూన్ 05(అక్షరం న్యూస్)**
ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం ఆవరణంలో కరెంటు ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది ఆదమర్చిన భక్తులు అటువైపు వెళితే అంతే సంగతులు అన్నట్టు ఉంది ఇంత పెద్ద ఆలయంలో ఇలాంటి విషయాన్ని ఎవరు పట్టించుకోకపోవడం సోషనీయమని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏదైనా పొరపాటు జరిగి ఏదైనా ప్రమాదం జరిగితే హడావిడి చేసే అధికారులు ముందుగానే ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ చర్యలు చేపట్టి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసుకోవడంలో ఆలయ అధికారులు విఫలమవుతున్నారని పలువురు భక్తులు ఆవేదన చేస్తున్నారు ఆలయానికి ముందు భాగంలో ఉన్న కరెంటు ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని దాని చుట్టూ ఎలాంటి రక్షణ చర్య లేకపోవడంతో ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని యాత్రికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా ఆలయంలో కనీస సౌకర్యం లేక భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మహిళా భక్తులు స్నానాలు చేసి బట్టలు మార్చుకోవడం కోసం ఎలాంటి సౌకర్యం లేదని అదే విధంగా సామూహిక మరుగుదొడ్లు లేకపోవడంతో భక్తులు అనేక ఇబ్బంది పడుతున్నారని జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన మల్లికార్జున స్వామి ఆలయానికి కనీస సౌకర్యాలు లేక ఆలయానికి వచ్చే భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం వాహనాలకు పార్కింగ్ లేక యాత్రికులు ఉండే స్థలాల్లోనే వాహనాలు పెట్టడంతో యాత్రికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే అధికారులు చర్యలు తీసుకొని వాహన పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలని అదేవిధంగా మౌలికమైన వసతులు కల్పించి భక్తులకు అసౌకర్యం కలవకుండా చూసుకోవాలని ఆలయంలో ఎక్కడికి ఎక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఆలయంలో ఎక్కడ ఎలాంటి అవినీతి జరిగిన అధికారులకు కంప్లైంట్ చేయడానికి హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేయాలని భక్తుల కోరుతున్నారు. కోట్లల్లో ఆదాయం వచ్చే ఆలయానికి భక్తులకు సౌకర్యాలు లేకపోవడం ఎన్నో విమర్శలకు దారితీస్తుందని ఎప్పటినుండో ఈ ఆలయానికి వస్తున్నామని అప్పటినుండి ఇప్పటివరకు ఆలయంలో ఎలాంటి మార్పులు జరగలేదని భక్తులకు కనీస సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆలయానికి కనీస వసతులు ఏర్పాటు చేయాలని చేయాలి భక్తుడు గర్రెపల్లి. రామ్మూర్తి.

# ప్రతి పౌరుడి కి మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ఉంది





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో రామగుండం పట్టణ ప్రకృతి వనం , నగర వాటిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో వన మహొూత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న స్వశక్తి మహిళలలో ఆసక్తి ఉన్న వారిని అమృత్ మిత్రలుగా నియమించి వారిచే మొక్కలు నాటించి సంరక్షణా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 30 మంది స్వశక్తి మహిళలు అమృత్ మిత్రలుగా సేవలందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాభాజ్ , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తేజస్విని , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా సిబ్బంది స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..

## అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ






**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిదని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కాలుష్య నియంత్రణ మండలి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ , సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్ , ఎన్ టి పి సి , అల్ట్రా టెక్ సిమెంట్ కంపనీ , జి పి పి పి పి జి స్వచ్ఛంద సంస్థ లతో కలసి సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీ లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వాడకూడదని అన్నారు. చెట్లను పెంచాలని అన్నారు. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా కాలుష్యాన్ని నివారించే చర్యలు చేపట్టాలని అన్నారు.కాగా గోదావరిఖని ప్రదాన చౌరస్తా నుండి కోదండ రామాలయం వరకు భారీ గా ర్యాలీ నిర్వహించి అనంతరం మానవ హారం గా ఏర్పడ్డారు. ఈ సంధర్భంగా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బట్ట తో చేసిన పర్యావరణ హిత సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బిక్షపతి , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సింగరేణి అధికారి డెనిల్ కుమార్ , ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారి వి . శుక్లా , ఎన్ టి పి సి అధికారి కె వి రావు , అల్ట్రా టెక్ సిమెంట్ జి ఎం ఎస్ రెడ్డి , కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వీరేష్ , కనక జ్యోతి , రామగుండం నగర పాలక సంస్థ అధికారులు కుమార స్వామి ,శంకర్ రావు , మెప్మా టి ఎం సి రజనీ , సి ఓ లు , ఆర్ పి లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- మొక్కలు నాటిన ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, అధ్యాపకులు

- పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలని పిలుపు



**బెల్లంపల్లి, జూన్ 05 ( అక్షరం న్యూస్)**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటినట్లు ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. మనిషి మనుగడకు పర్యావరణానికి మధ్యన విడదీయలేని అవినా భావ సంబంధం ఉందని పేర్కొన్నారు. మనిషి మనుగడ సాఫీగా సాగాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. భూమి, గాలి, నీరు కాలుష్యం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలి. ముఖ్యంగా పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పచ్చదనం, పరిశుభ్రత అన్ని వేళలా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సందర్భాన్ని పురస్కరి ంచుకొని కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. అం దులో భాగంగానే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాల అసిస్టెంట్ ప్రొపె సర్లు, అధ్యాపకుల సమన్వయంతో గురువారం మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరు పతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈద్గా పార్ధన స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి టౌన్ జూన్ 05 అక్షరం న్యూస్**

ఈనెల 7వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా చందపల్లి రోడ్ లో గల ఈద్గా ప్రార్థన స్థలం వద్ద శానిటేషన్ పనులను పరిశీలించారు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఈద్గా ప్రార్థనకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు ఈద్గా వద్ద శానిటేషన్ షామియన త్రాగునీరు ఇతరత్రా అన్ని ఏర్పాట్లు మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని పెద్దపల్లి పట్టణ ప్రజలు మతసామరస్యంతో చక్కటి వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ముస్లిం సోదరి సోదరమణులకు ముందస్తుగా బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతిఒక్కరు బట్ట సంచులను వాడాలి

### మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్




**పెద్దపల్లి టౌన్ జూన్ 5 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక – ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా గౌరవ (కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ) మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ( ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ) ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి పట్టణ వ్యాపార వర్తక యజమానులతో ప్లాస్టిక్ కవర్లు ( సింగిల్ యూజ్ ప్లాస్టిక్ )పై భాగ్య లక్ష్మీ టెక్నాలజీ ప్రయివేటు లిమిటెడ్ వారి ద్వార అవగాహన కార్యక్రమం నిర్వహించడాం జరిగింది ఈసందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం అనుగుణంగా పెద్దపల్లి పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించడాం జరిగింది అని దయచేసి పట్టణ ప్రజలు నిత్యావసర సరుకులకు వచ్చేటప్పుడు బట్ట సంచులు వెంటతీసుకొని రావాలని అన్నారు భాగ్య లక్ష్మీ బయో ప్రయివేటు లిమిటెడ్ వారు ప్లాస్టిక్ రహిత సంచులు తయారీ చేయడం జరుగుతుంది అని అవే కాకుండ హాని కలగని బట్టసంచులు వాడాలని అన్నారు ఈకార్యక్రమంలోవార్డ్ ఆఫీసర్లు,భాగ్య లక్ష్మి బయో టెక్నాలజీ రాజకుమార్ రెడ్డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొనా

## సీఎం సహాయ నిధి పేదలకు వరం





**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జూన్ 5(అక్షరం న్యూస్)**

కొత్తగూడ మండలం దొరవారి వేంపల్లి గ్రామానికి చెందిన ఈక సారక్క గారు మరియు ఎర్రవరం గ్రామనికి చెందిన ధనసరి యకబాబు ఇరువురు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రి లో చేరి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణభీవృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డా"ధనసరి అనసూయ సీతక్క.. గారి కి విన్నవించగా తక్షణమే సీఎం సహాయ నీది నుంచి చెక్కులను ఇప్పించటం జరిగిందని అట్టి యొక్క చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య గారి ఆధ్వర్యంలో గురువారం రోజు కొత్తగూడ మండల కేంద్రం లో బాధితులకు అందించటం జరిగింది ఈ కార్యక్రమం లో వజ్జ సురేందర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బిట్ల శ్రీను సోలం వెంకన్న, సిరిగిరి సురేష్ యాదగిరి కిరణ్ సునీల్ శ్రవణ్ ధనసరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ రామగుండం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

# ర్యాలీ మొక్కలు నాటే కార్యక్రమం






**జ్యోతినగర్, ఎన్ టి పి సి జూన్ 5, పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ రామగుండం –తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించింది. ఉదయం 6:30 గంటలకు టౌన్షిప్లోని మెయిన్ షాపింగ్ సెంటర్ నుండి గ్రీన్ వాక్ ప్రారంభించారు. ఈ ప్రభాత బేరిని సంస్థ ఆర్ అండ్ టి కార్యనిర్వాహక సంచాలకులు చందన్ కుమార్ సమంత గారు జెండా ఊపి శుభారంభం చేశారు. అనంతరం ఎంజీ స్టేడియం సమీపంలోని వృక్షార్పణ స్థలానికి చేరుకొని, పర్యావరణ నిర్వహణ విభాగం సభ్యుల నుంచి సాదర స్వాగతం పొందారు. ఈ సందర్భంగా సమంత గారు పర్యావరణ పరిరక్షణ ప్రమాణాన్ని ఆంగ్లంలో, తెలంగాణలోని ఆపరేషన్ విభాగ ప్రధాన అధికారి ముకుల్ రాయ్ హిందీలో చదివి అందరితో ప్రమాణం చేయించారు. ఎన్టీపీసీ ఆపరేషన్స్ డైరెక్టర్ సందేశాన్ని ఆపరేషన్ విభాగ ప్రధాన అధికారి కే.సి. సింఘా రాయ్ చదివి వినిపించారు. ఈ సందేశం సంస్థ యొక్క పర్యావరణ అంశాల పట్ల ఉన్న కట్టుబాటును వ్యక్తం చేసింది. రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి సమంత తన ప్రసంగంలో సంస్థలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తొలగించేందుకు అందరూ కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజువారి జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణకు కృషిచేసే వ్యక్తులను గుర్తించి వారి ఉత్తమ ఆచరణలను ఇతరులతో పంచుకో వాలని, తద్వారా ప్రేరణ కలిగించాలని తెలియజేశారు. ప్లాస్టిక్



వాడకాన్ని తగ్గించేందుకు భాగంగా, పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఉద్యోగులు, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సభ్యులు, చట్టబద్ధ సంస్థలు, ఇతర భాగస్వాములకు జ్యూట్ సంచులను అందించారు. ఎన్టీపీసీ, సీఐఎస్ఎఫ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, జిఈఎమ్ 2025 కార్యక్రమాలలో పాల్గొన్నవారి కోసం నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను పంపిణీ చేయడం ద్వారా పర్యా వరణ అవగాహనను పెంపొందిం చారు. ఇంకా, పర్యావరణాన్ని హరితంగా మార్చే ఉద్దేశంతో 200 పండ్ల మొక్కలను నాటే సామూహిక వృక్షార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించడంలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది. ఈ కార్యక్రమంలో డీఎంఎస్ అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత , డీఎంఎస్ సీనియర్ సభ్యులు, శాఖాధిపతులు, సంఘాలు, కార్మిక సంఘాల ప్రతినిధులు కృష్ణయ్య రాజేశ్వర్ మహేందర్ నవదీప్ రాథోడ్ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రామగుండం పురపాలక సంఘం డివిజన్ల పునర్ విభజన పార్టీ నేతల కోసం కాకుండా ప్రజలకు అనుకూలంగా పారదర్శకంగా చేయండి...దినేష్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నగర పాలక సంస్థలో డివిజన్ల పునర్విభజన ముసాయిదా నోటిఫికేషన్ గందరగోళంగా ఉందని, ఎలాంటి పారదర్శకత చూపలేదని, ఏదో చేశామా అంటే చేసాం అని హడావిడిగా తప్పుల తడక గా డ్రాఫ్టింగ్ నోటిఫికేషన్ తయారు చేసారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ విమర్శించారు. గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ గారిని కలిసి మద్దెల దినేష్ వినతి పత్రం అందజేశారు. అనంతరం అయిన మాట్లాడుతూ చాలామంది ఓటర్లను లెక్కించకుండానే కేవలం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోనే సిబ్బంది కూర్చొని మొక్కుబడిగా ముసాయిదా తయారు చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కొన్ని డివిజన్లలోని ఓటర్లను పరిగణనలోకి తీసుకోకుండా, పార్ట్ అని పొందుపర చడం అయోమయానికి దారితీస్తోందన్నారు. ఓటరు జాబితా పొంతన లేకుండా ఉండడం పట్ల పలువురు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూన్నారని అన్నారు. ఇక పోతే 5వ ఇంక్లైన్, పరుశురాం నగర్ 33వ డివిజన్ గా ప్రస్తుతం కొనసాగుతుంది ఇందులో సుమారు 32వందల ఓట్లు ఉండగా ఇందులోనుండి పరుశురాం నగర్ ప్రత్యేక డివిజన్ సృష్టించి 33 వ డివిజన్ లో సంబంధం లేని తిలక్ నగర్ విఠల్ నగర్ ఓట్లను చేర్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇక పోతే 33వ డివిజన్ లోని 5ఇన్క్ లైన్ లోని సుమారు ఆరు నుండి ఎనిమిది వందల ఇండ్లను



ముసయిదా లో కనపడకుండా చేయడంలో ఆంతర్యం ఏమిటి అని, ఎవరి మెప్పు కోసం చేస్తున్నారని అధికార పార్టీ నేతలకు అనుకూలంగా ఉండేందుకు కోసం అధికారులు కష్టపడుతున్నార అని ప్రశ్నించారు. తొలగించినవన్ని దాదాపు దళిత సామజిక వర్గంకు చెందిన ఇండ్ల ఓటర్లే అని, దాని వల్ల రిజెర్వ్షన్లు మారిపోయే విధంగా అధికార పార్టీ నేతలు అధికారులు కలిసి ఈ తతంగం నడిపిస్తున్నారా అని ఆరోపించారు. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది ముందుగా మున్సిపల్ కార్యాలయం వదిలేసి డివిజన్లో పర్యటిస్తూ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తూ అధికార పార్టీ నేతలకు అనుకూలంగా కాకుండా ప్రజలకు అనుకూలంగా విభజన ప్రక్రియ కొనసాగించాలని డిమాండ్ చేశారు. కావాలనే దళితులు ఓటర్లను, మరియు ఇండ్లను వివక్షతతో తొలగిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, అలాంటి ఆలోచనలు ఉంటే అధికారులు మానుకోవాలని హితువు పలికారు. దళిత డివిజన్ల రిజర్వేషన్లకు భంగం కలిపిస్తే గౌరవ హై కోర్టును ఆశ్రయిస్తామని దినేష్ హెచ్చరించారు.

## పారదర్శకంగా భూ సమస్యలు పరిష్కరించటం కోసమే రెవెన్యూ సదస్సులు...

### తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ ) జూన్ 4 (అక్షరంన్యూస్)**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా ప్రజలకు భూమి సంబంధిత హక్కులను పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా తల్లాడ మండలంలోని బాలపేట గ్రామంలోని గవర్నమెంట్ స్కూల్ నందు రెవెన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణ రావు పాల్గొని అధికారులతో కలిసి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ప్రజలకు వివరించారు. భూభారతి చట్టం ద్వారా భూ నమోదును పూర్తిగా డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా చేయడం రెవెన్యూ రికార్డుల పారదర్శకత భూ యజమానుల హక్కుల రక్షణ వంటి ప్రయోజనాలను గురించి తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు వివరించారు. అలాగే ప్రజలు ఇప్పటివరకు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా బాలపేట గ్రామస్తుల నుంచి వివిధ భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుల కటికి కిరణ్ కుమార్, భూక్య అంజయ్య, బుజ్జి బాబు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, రెవెన్యూ అధికారులు, బాలపేట రైతు సోదరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన బ్లూ కోర్ట్ సిబ్బంది శంకర్ శివ శంకర్



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 05(అక్షరం న్యూస్)**

స్థానిక వివరాలలోకి వెళ్తే పోత్కపల్లి గ్రామ పరిధిలో 29 రైల్వే గేట్ వద్ద దానాపూర్ ట్రైన్ నుండి ప్రమాదవశాస్తు గుర్తుతెలియని వ్యక్తి కింద పడిపోవడం గమనించిన బ్లూ కోర్ట్ సిబ్బంది శంకర్ మరియు శివశంకర్ వెంటనే స్పందించి హుటాహుటిన వెళ్లి ఎస్సై దీకొండ రమేష్ సూచన మేరకు ప్రమాదానికి గురైన వ్యక్తిని ప్రమాద చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ రప్పించి సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు ఒక వ్యక్తిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన బ్లూకోట్ సిబ్బంది నీ ఎస్సై తో పాటు గ్రామ ప్రజలు అభినందించారు

## పేదల కోసమే ఇందిరమ్మ ఇండ్లు..

### లబ్ది దారులు త్వరితగతిన నిర్మించుకోవాలి జిల్లాకలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి, జూన్ 05 అక్షరం న్యూస్)**

పేదల సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేసిందని అందులో భాగంగా సంబంధితలబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించా రు. గురువారం రోజు ఆయన బెల్లంప ల్లి మండలంలోని పెరకపల్లి గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నియామక పత్రాలను అందజేశా రు .అనంతరం ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మించుకోవాలన్నారు. సంబంధిత కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పెరకపల్లి గ్రామపంచాయతీకిరావడంతో మాజీ జడ్పిటిసి సభ్యుడు బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్ శాలువాతో సన్మానించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సూచన మేరకు పెర్కపల్లి గ్రామపంచాయతీ లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప త్రాలు అందజేయడం తోపాటు ఇంటి నిర్మాణాలకు సంబంధించిన శంకుస్థాపనలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్వయంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు కారుకూరి రామచందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీంగతి సత్యనారాయణ,బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ,ఎంపీడీవో, ఎంపీ ఓ,హౌసింగ్ శాఖల అధికారులు,పంచాయతీ సెక్రెటరీ,నాయకులు భాకం కొమురయ్య, సందెల మల్లేష్, బాకం అంజయ్య, బొలిశెట్టి సుధాకర్, ముత్తె భూమన్న, డోలే సురేష,కళాలి వెంకటేష్,దూడం మహేష్ , పరశురాం, రత్న నాయక్,సింగతి విజయ్ కుమార్, ఇందిరమ్మ ఇండ్లకమిటీ సభ్యులు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యుద్ధ విమానాలు కోల్పోయింది నిజమే: సీడీఎస్ అనిల్ చౌహాన్



న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్ సమయంలో భారతీయ యుద్ధ విమానాలు కూలినట్లు పాకిస్థాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆ అంశంపై ఇవాళ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ రియాక్ట్ అయ్యారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో యుద్ధ విమానాల కూల్చివేత ప్రశ్నకు స్పందించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో యుద్ధ విమానాలు కూలిన మాట వాస్తవమే అని అంగీకరించారు. కానీ ఎన్ని యుద్ధ విమానాలు కూలాయన్న ప్రశ్నకు ఆయన నేరుగా సమాధానం ఇవ్వలేదు. యుద్ధ విమానం కూలిందా అన్న అంశం ముఖ్యమైంది కాదు అని, ఎందుకు కూలయన్నదే కీలక అంశం అవుతుందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.ఆరు యుద్ధ విమానాలు కూల్చినట్లు పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. కానీ సంఖ్య విషయంలో ఆయన స్పష్టతను ఇవ్వలేదు. ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన వ్యూహాత్మక లోపాల్ని గుర్తించగలిగామని, దాన్ని పరిష్కరించామని, ఆ తర్వాత రెండు రోజుల్లోనే మళ్లీ రంగంలోకి దిగామని, మన యుద్ధ విమానాలను శత్రువులపై దింపామని, లాంగ్ రేంజ్ టార్గెట్లను కూడా ఛేధించామని చౌహాన్ తెలిపారు.యుద్ధ విమానాలపై భారతీయ ప్రభుత్వ అధికారి లేదా సైనిక అధికారి స్పందించడం ఇదే మొదటిసారి. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7వ తేదీన ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టారు. పాక్ ఆక్రమిత భూభాగంలో ఉన్న ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశారు. అయితే ఆ ఆపరేషన్ సమయంలో మన యుద్ధ విమానాలు నేలకూలినట్లు కొన్ని వార్తలు వచ్చాయి. పాకిస్థాన్ మాత్రం అయిదు విమానాలను కూల్చినట్లు పేర్కొన్నది. కూలిన వాటిల్లో మూడు రఫేల్స్, ఓ సుఖోయ్, ఓ మిగ్ ఉన్నట్లు పాక్ మీడియా ఆ రోజున కొన్ని కథనాలు రాసింది. అయితే ఆ ఆపరేషన్‌లో విమానాలు కోల్పోయినట్లు సీడీఎస్ అంగీకరించినా.. సంఖ్య ఎంత అన్న దానిపై ఆయన క్లారిటీ ఇవ్వలేదు.

## దేశంలో క్రమంగా పెరుగుతున్న కరోనా వైరస్ వ్యాప్తి.. రెండు వేలు దాటిన పాజిటివ్ కేసులు



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ఇన్ని రోజులూ శాంతించిన కరోనా వైరస్ మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. భారత్‌లోనూ కరోనా వైరస్ వ్యాప్తి క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం భారత్‌లో కొవిడ్ వైరస్ కేసుల సంఖ్య రెండు వేలు దాటింది.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. గడిచిన 24 గంటల్లో సుమారు వెయ్యి మందికి పాజిటివ్‌గా తేలింది. నిన్న 1,828 యాక్టివ్ కేసులు ఉండగా.. తాజా కేసులతో కలిపి ఆ సంఖ్య 2,710కి పెరిగింది. అత్యధికంగా కేరళ రాష్ట్రంలో 1,147 కేసులు నమోదైనట్లు తెలిపింది. ఆ తర్వాత మహారాష్ట్రలో 424 కేసులు, ఢిల్లీలో 294, గుజరాత్‌లో 223, కర్ణాటకలో 148, తమిళనాడులో 148, పశ్చిమ బెంగాల్‌లో 116 కేసులు నమోదైనట్లు వివరించింది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌లో 16, తెలంగాణలో 3 పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి. కాగా, మే 25తో ముగిసిన వారంలో ఇన్ఫెక్షన్లు ఐదు రెట్లు పెరిగి 1,000 మార్క్‌ను దాటినట్లు వెల్లడించింది. మరోవైపు వైరస్ వ్యాప్తితోపాటు మరణాలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. గత 24 గంటల వ్యవధిలో ఏడు మరణాలు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. మహారాష్ట్రలో రెండు మరణాలు సంభవించగా, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో ఒక్కొక్కటి చొప్పున మరణాలు నమోదయ్యాయి.

## స్టీల్, అల్యూమినియంపై 50 శాతం సుంకాన్ని పెంచిన ట్రంప్




న్యూయార్క్: వాణిజ్య యుద్ధానికి తెరలేపిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్(%ణశీఘ్రీఎ ఢతీబఎజూ%).. తాజాగా మరో నిర్ణయాన్ని వెల్లడించారు. స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు చెప్పారు. స్వదేశీ స్టీల్ పరిశ్రమను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం నిర్ణయం వల్ల స్థానిక స్టీల్ పరిశ్రమకు ఊతం వస్తుందని, జాతీయ సరఫరా పెరుగుతుందని, దీంతో చైనాపై ఆధారపడే సందర్భాలు తగ్గుతాయని ట్రంప్ పేర్కొన్నారు.

అమెరికా స్టీల్ పరిశ్రమ అభివృద్ధి కోసం 14 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు చెప్పారు. జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే ఆ డీల్‌కు చెందిన తుది నిర్ణయం ఇంకా తీసుకోవాల్సి ఉందన్నారు. స్టీల్ పరిశ్రమలో ఇక నుంచి ఉద్యోగులు తీసివేత ఉండదని, ఔట్ సోర్సింగ్ కూడా ఉండదన్నారు. ప్రతి స్టీల్ పరిశ్రమ కార్మికుడికి 5 వేల డాలర్ల బోనస్ అదనంగా వస్తుందని ట్రంప్ చెప్పారు. నిప్పాన్ స్టీల్‌తో ఒప్పందం కుదుర్చుకోనున్న నేపథ్యంలో అమెరికా స్టీలల్ పరిశ్రమ ఉద్యోగులు పేమెంట్, హైరింగ్ అంశంలో ఆందోళన చెందుతున్నారు. అయితే అమెరికా స్టీల్‌ను రక్షించినట్లు ట్రంప్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. అమెరికాలోని అతిపెద్ద స్టీల్ పరిశ్రమ పిట్స్‌బర్గ్‌లో ఉన్నది. 2018లో తొలిసారి అధ్యక్షుడు అయినప్పుడు టారిఫ్‌ను 25 శాతానికి ట్రంప్ పెంచారు. సుంకాన్ని 50 శాతానికి పెంచడం అంటే, అమెరికా ఉక్కు పరిశ్రమను ఆదుకోవడమే అని ట్రంప్ వెల్లడించారు.

# వీడ్కోలు వేళ ముఖంపై గాయంతో మస్క్.. డ్రగ్స్ వినియోగించారా..? అంటూ విలేకరుల ప్రశ్న

ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ (%జుశ్రీశీఅ వీబంఓ%)పై గత కొంతకాలంగా డ్రగ్స్ ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. మస్క్ తరచూ నిషేధిత డ్రగ్స్ (%ఃతీబస్త్రం%) తీసుకుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా నివేదిస్తోంది. అయితే, ఆ ఆరోపణలపై మస్క్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. రోగన్‌తో కలిసి గతంలో ఓసారి డ్రగ్స్ సేవించిన విషయం నిజమేనని ఒప్పుకున్నారు. ఆ తర్వాత తాను డ్రగ్స్ తీసుకోలేదని స్పష్టం చేశారు. అయితే, తాజాగా డోజ్ శాఖ నుంచి వైదొలగిన మస్క్.. ఓవెల్ ఆఫీస్‌లో జరిగిన వీడ్కోలు సమావేశంలో ఓ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. డ్రగ్స్ వినియోగంపై మస్క్‌కు ప్రశ్న ఎదురైంది.




వీడ్కోలు సమావేశానికి మస్క్ ముఖంపై గాయంతో వచ్చారు. అంతేకాదు ఆయన ప్రవర్తన కూడా చాలా విచిత్రంగా అనిపించింది. అదే సమయంలో మస్క్ డ్రగ్స్ తీసుకున్నారంటూ న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. ఆయన క్రమం తప్పకుండా కెటామైన్, ఎక్స్‌టసీ, సైకెడెలిక్ తీసుకునేవారని పేర్కొంది. దీంతో వీడ్కోలు వేళ డ్రగ్స్ వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. ఈ విషయంపై తాజా మీటింగ్‌లో మస్క్‌కు ప్రశ్న ఎదురైంది. వైట్‌హౌస్‌లో ఉన్నప్పుడు కూడా డ్రగ్స్‌ను వినియోగించారా? అని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి మస్క్ స్పందిస్తూ.. అదంతా తప్పుడు కథనం అంటూ చెప్పుకొచ్చారు.

మస్క్‌కు ఘనంగా వీడ్కోలు..అమెరికా ప్రభుత్వంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ () శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎలాన్ మస్క్ (%జుశ్రీశీఅ వీబంఓ%).. ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. 'అమెరికా ప్రభుత్వంలో ప్రత్యేక గవర్నమెంట్ ఉద్యోగిగా తన షెడ్యూల్ ముగిసింది. ప్రభుత్వంలో వృథా ఖర్చులు తగ్గించేందుకు తనకు అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుడు ట్రంప్‌నకు ఆయన ధన్యవాదాలు. డోజ్ మిషన్ భవిష్యత్తులో మరింత బలపడుతుంది' అంటూ రెండు రోజుల క్రితం ఎలాన్ మస్క్ ట్వీట్ చేశారు. అయితే, డోజ్‌లో మస్క్‌ను నిన్న చివరి రోజు. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు ట్రంప్ మస్క్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.

స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన అధ్యక్షుడు ట్రంప్..వీడ్కోలు సందర్భంగా ఓవెల్ ఆఫీస్‌కు వెళ్లిన మస్క్‌కు ట్రంప్ ఓ ప్రత్యేక బహుమతిని (%ంజూవఎఖ్రీ స్త్రఱట్%) ఇచ్చారు. బంగారు రంగుతో కూడిన తాళం చెవిని అందించారు. ప్రత్యేకమైన వ్యక్తులకే ఈ బహుమతి అందిస్తానని ట్రంప్ ఈ సందర్భంగా తెలిపారు. ఇది దేశం తరఫున అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక ప్రెస్ మీట్‌లో మస్క్ సేవలను ట్రంప్ అభినందించారు. తనకు అప్పగించిన బాధ్యతలను మస్క్ అవిశ్రాంతంగా నిర్వహించారని అన్నారు. ప్రపంచంలోనే మస్క్ ఒక గొప్ప వ్యాపారవేత్త, ఆవిష్కర్త అని కొనియాడారు. తన ప్రతిభను దేశ అభివృద్ధికి వినియోగించేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు.

## 55 ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు నోటీసులు

### నిబంధనలు పాటించని కాంట్రాక్టర్ల తొలగింపు విజిలెన్స్ నివేదికపై చర్యలకు రంగం సిద్ధం



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ఆస్పత్రుల్లో రోగులకు భోజనం అందించే విషయంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందన్న విజిలెన్స్ నివేదిక మేరకు రాష్ట్రవ్యాప్తంగా 55 ప్రభుత్వ ఆస్పత్రుల్లోని సూపరింటెండెంట్లకు వైద్య ఆరోగ్యశాఖ షోకాజ్ నోటీసులు జారీచేసింది. కాంట్రాక్టర్లపైనా చర్యలకు ఉపక్రమించింది. ప్రభుత్వాస్పత్రుల్లోని రోగులకు నాణ్యతలేని భోజనం పెడుతున్నారని, డైట్ మెనూ పాటించడం లేదని ప్రభుత్వానికి ఫిర్యాదులొచ్చాయి. దీనిపై సర్కారు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఆ నివేదిక సర్కారు అందింది. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలకు ఉపక్రమించింది.మొత్తం 55 మంది ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. ఇందులో తెలంగాణ వైద్యవిధాన పరిషత్ పరిధిలోని 40ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్.. వైద్యవిద్య సంచాలకుల పరిధిలోని 15 ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు డీఎంఈ నరేంద్రకుమార్‌షోకాజ్ నోటీసులిచ్చారు. మెనూ పాటించని, రోజూ ఒకే తరహా భోజనం పెట్టేవారిని, పరిశుభ్రత పాటించని కాంట్రాక్టర్లను తక్షణమే తొలగించాలని కలెక్టర్లను వైద్య శాఖ ఆదేశించింది. ఆస్పత్రుల్లో వెంటనే ప్రత్నామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించింది.

## పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై సర్వే



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో గోదావరిలో పలు నదుల ప్రవాహాలు సజావుగా కలవకుండా, ముంపునకు కారణమవుతున్నాయన్న తెలంగాణ అభ్యంతరాలపై కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) స్పందించింది. పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై సర్వే ఆరు నదుల ప్రవాహంపై జరపాలని సీడబ్ల్యూసీ నిర్ణయం ఖర్చు పోలవరం ప్రాజెక్టు అథారిటీదే! ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో గోదావరిలో పలు నదుల ప్రవాహాలు సజావుగా కలవకుండా, ముంపునకు కారణమవుతున్నాయన్న తెలంగాణ అభ్యంతరాలపై కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) స్పందించింది. ఆయా నదుల ప్రవాహాలపై సర్వే చేసేందుకు సమ్మతి తెలిపింది. సర్వే చేయాలంటూ పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) కూడా సీడబ్ల్యూసీని కోరింది.నదుల క్రాస్ సెక్షన్లకు సంబంధించిన వివరాలూ అందించింది. సర్వేకయ్యే వ్యయాన్ని పీపీఏ భరించనుంది. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ హైదరాబాద్‌లోని కృష్ణా–గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ (కేజీబీవో)ను సీడబ్ల్యూసీ ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం లేఖ రాసింది. నదుల ప్రవాహాలపై సర్వే చేశాక, నివేదికపై తెలుగు రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులతో కౌంటర్ సంతకం చేయించాలని ఆదేశించింది.


# సూటిగా ఎదుర్కొనే ధైర్యంలేక దిగజారుడు రాజకీయాలు.. పీసీసీ చీఫ్‌పై హరీశ్‌రావు ఫైర్



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

హైదరాబాద్: బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌తో రహస్యంగా సమావేశమయ్యారన్న పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుమండిపడ్డారు. పీసీసీ అధ్యక్ష హోదాలో ఉండి చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సూటిగా ఎదుర్కొనే ధైర్యంలేక దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. విలువలు విస్మరించి రేవంత్ రెడ్డి బాటలోనే నడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్దాలు, నిజం అయిపోవన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలుపై దృష్టిపెట్టాలని చురకలంటించారు.పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు. విలువలకు తిలోదకాలు ఇచ్చి, రేవంత్ రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్దాలు, నిజం అయిపోవు.పెళ్ళిలోనో, చావు లోనో కలిసిన సందర్భాలే తప్ప మీరు ఆరోపించినట్లు ఇతర పార్టీ నాయకులను గానీ, మా పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గాని ఎప్పుడూ వ్యక్తిగతంగా కలిసింది లేదు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మీ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను. ఇలాంటి ఆరోపణలు మానుకొని, స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు పై దృష్టి పెట్టాలని మహేష్ కుమార్ గౌడ్‌కు సూచిస్తున్నాం.' అంటూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## తలుపులు వేసి ఉన్నాయో లేదో చూసుకోవాలి.. మాక్రాన్ దంపతుల గొడవపై ట్రంప్ చమత్కారం



వియత్నాం పర్యటనకు వెళ్లిన సందర్భంగా విమానం నుంచి దిగడానికి ముందు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్)ను ఆయన భార్య బ్రిగిట్ మాక్రాన్ చెంపదెబ్బ కొట్టడం తీవ్ర చర్చనీయాంశం అయింది. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఈ వ్యవహారంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. అలాంటివి జరిగేటప్పుడు తలుపులు మూసి ఉన్నాయో లేదో చూసుకోవాలంటూ వ్యాఖ్యానించారు. డోజ్ శాఖ నుంచి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తప్పుకున్న నేపథ్యంలో ఓవెల్ ఆఫీస్‌లో ట్రంప్ మీడియాతో సంభాషించారు. ఈ సందర్భంగా మాక్రాన్ దంపతులకు సంబంధించిన వైరల్ వీడియోపై స్పందించాలంటూ ఓ విలేకరు ట్రంప్‌ను కోరారు. దీనికి అధ్యక్షుడు స్పందిస్తూ.. 'ఈ విషయం గురించి నేను నేరుగా మాక్రాన్‌తో మాట్లాడాను. వారు బాగానే ఉన్నారు. వారిద్దరూ నిజంగా మంచి వ్యక్తులు.. నాకు బాగా తెలుసు' అంటూ చెప్పుకొచ్చారు. ఈ మేరకు ప్రపంచ నాయకులకు ఓ సలహా కూడా ఇచ్చారు ట్రంప్. అలాంటివి జరిగినప్పుడు తలుపులు వేసి ఉన్నాయో లేదో ఓసారి చూసుకోవాలంటూ చమత్కరించారు. ట్రంప్ చమత్కారానికి అక్కడున్న వారంతా ఒక్కసారిగా నవ్వారు. ట్రంప్ కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## కొడుకు అప్పు చెల్లించడం లేదని తండ్రి కిడ్నాప్...

- చరవాణి సిగ్నల్ ద్వారా గుర్తింపు...
- కేసు ఛేదించిన పోలీసులు...
- ముగ్గురు వ్యక్తులు అరెస్టు... రిమాండ్ తరలింపు..




రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-05(అక్షరం న్యూస్)

ఎవరైనా అప్పు తీసుకుని తిరిగి ఇవ్వకపోతే ఏం చేస్తారు? ముక్కుపిండైనా వసూలు చేస్తారనేది వాస్తవం. కానీ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో అప్పు ఇచ్చిన వ్యక్తి దారుణానికి ఒడిగట్టాడు. కొడుకు చేసిన అప్పు తండ్రి కి చేటయ్యింది. తన కొడుకు మిత్రులు కిడ్నాప్ చేసి బెదిరింపులకు పాల్పడ్డ ఘటన ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో చోటుచేసుకుంది.ముస్తాబాద్ ఎస్సై గణేష్ తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామానికి చెందిన జంపల్లి మల్లయ్య(72) అనే వృద్ధుడు కనిపించడం లేదని అతని భార్య మల్లమ్మ ఈనెల మూడో తేదీన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దర్యాప్తులో భాగంగా విచారణ చేపట్టిన పోలీసులు చరవాణి సిగ్నల్స్ ఆధారాలు సేకరించగా మల్లయ్య కోరుట్లలో ఉన్నట్లు గుర్తించారు.పోలీసులు వృద్ధుడిని అదుపులో తీసుకోని విచారించగా... తన కుమారుడు పరుశురాములు స్నేహితుడు కోనరావుపేట మండలం మల్కపెటకు చెందిన బోయిని రాజేందర్ కు పరశురాములు రు. 30 లక్షల రూపాయలు ఇవ్వాలని. దీనిని మనసులో పెట్టుకున్న రాజేందర్, పరుశురాం తండ్రిని కిడ్నాప్ చేసేందుకు ఓ పన్నాగం పన్నాడు. బోయిని రాజేందర్, కలికోట రవి, సందడి కాడి సతీష్ లు సుమంత్ లు కలిసి ఈనెల 2వ తారీఖున మల్లయ్య ను కిడ్నాప్ చేశారు. కోరుట్లలోని ఒక గదిలో బంధించి ఆ వృద్దున్ని చితకబాది డబ్బులు ఇవ్వాల్సిందిగా బెదిరింపులకు పాల్పడ్డారు. చరవాణి సిగ్నల్స్ తో ఆధారంగా కిడ్నాప్ కు పాల్పడ్డ రాజేందర్, రవి,సతీష్ లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై తెలిపారు. కారు డ్రైవర్ సంపత్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## సిరిసిల్ల నేతాజీ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 5 (అక్షరం న్యూస్): సిరిసిల్ల నేతాజీ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ టెక్ బ్రిక్స్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో డిగ్రీ పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్వీధర్ రావు, ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగానికి సెలెక్ట్ కావడానికి అర్హతలు ఏదైనా డిగ్రీ పాస్ అయ్యి ఉండాలని, టైపింగ్ లో మంచి నైపుణ్యం ఉండాలని తెలిపారు. అంతేకాకుండా 25 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులను టైపింగ్ టెస్ట్ మరియు ఇంటర్వ్యూ ద్వారా సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. నెలకు జీతం 20000 నుండి 25000 వరకు ఇవ్వబడునని అన్నారు. జాబ్ లొకేషన్ హైదరాబాద్ ఇంటర్వ్యూ కోసం విద్యార్థులు తేదీ: 06/06/2025 అనగా శుక్రవారం రోజున ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలవరకు హజారు కావాలన్నని అన్నారు. వచ్చేటప్పుడు 2 రేసుమ్ లు తీసుకొని సిరిసిల్లలోని నేతాజీ డిగ్రీ కళాశాల ఆటోనగర్ లో సంప్రందించగలరని తెలిపారు.

## మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 05: భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు మం డలంలోని నిడిగొండ, భాంజీపేట గ్రామాలలో గురువారం జరిగాయి. రెండు గ్రామాలలో భూ సమస్యలకు సంబంధించిన 190 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో తహసీల్దార్ మోహ్సిన్ ముఖ్తబ, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆర్ ఐ లు రవిందర్ శరత్, శ్రీనివాస్, సర్వేయర్ నరేష్, మలేష్, శారద. అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి

### రైతులకు అండగా రేవంత్ సర్కార్

కామారెడ్డి,జూన్5( ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వం సలహాదారు, మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాన అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు దేశానికి ఆదర్శమని, ఇతర రాష్ట్రాల వారు తెలంగాణను ఆధ్యయనం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో అందిస్తున్న పథకాలు, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎందుకు లేవో సమాధానం చెప్పాలన్నారు. గాలి మాటలు చెప్పే వారికి గట్టి సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజలు ఆలోచించి.. మంచి పనిచేసే వారికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో నీటి, కరెంట్ కొరత లేదని స్పష్టం చేశారు. రైతు లేనిదే

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరణ...





- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి.
- కొణిజర్ల మండలం మునగాల గ్రామంలో
- రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 5 (అక్షరంన్యూస్)

గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కొణిజర్ల మండలం మునగాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును తనిఖీ చేసి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణను, రిజిస్టర్ లను పరిశీలించి, రెవెన్యూ సదస్సు నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతిలో అవకాశం ఉందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించు కోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోస పూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గిరి, ఆర్.ఐ. రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈడ్పుగంటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 5 (అక్షరంన్యూస్)

హైదరాబాద్: హస్తినాపురం, జీఎస్ఆర్ కన్వెన్షన్ నందు జరుగుతున్న ఈడ్పుగంటి సుబ్రహ్మణేశ్వర రావు, జయలక్ష్మి దంపతుల కుమారుని వివాహ వేడుకలో పాల్గొని వధువరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# ఎంపీ క్యాంపు కార్యాలయంలో లాయర్లకు దుస్తుల క్లాత్ అందజేత..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రజాసేవలో ఏడాదిపాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని.. గురువారం గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో.. సీనియర్ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లాయర్లకు.. కోర్టులో ధరించే దుస్తులకు సంబంధించి నూతన క్లాత్ ను అందజేశారు. అడ్వకేట్ సొసైటీ బాధ్యులు రాజశేఖర్ రెడ్డి కి ముట్టజెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు

## నీతి ఆయోగ్ చర్చల ప్రభావం ఎంత?

### ఏటా మొక్కుబడిగా సమావేశాలు

### సిఎంల అభ్యర్థనలపై చర్యలు శూన్యం

న్యూఢిల్లీ,జూన్5 ( ప్రధానమంత్రి మోడీ సమక్షంలో... ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ భేటీలో పలు అంశాలపై చర్చ జరగడం అటుంచితే..పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కాలేదు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చక్కగా ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం అన్నది ఉమ్మడిగా నిర్ణయించి ముందుకు సాగాల్సి ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించడం లేదు. నీతి ఆయోగ్‌లోనూ ప్రధాని ప్రసంగానికే పెద్దపీట వేస్తున్నారు. హాజరైన సిఎంలు ప్రస్తావించిన అంశాలపై చర్చించడం లేదా, తదుపరి చర్యలు కానరావడం లేదు. మొత్తంగా దేశంలో కేంద్రంలో ఏ పార్టీ అధికారం లో ఉన్నా సమావేశాలు, చర్చలు అన్నవి తూతూ మంత్రంగా సాగుతున్నాయి. సమావేశాలు, చర్చలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా సాగుతున్నాయి. అనేక సందర్భాల్లో నీతి ఆయోగ్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ సమస్యలపై నేరుగానే ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల సమస్యలను దేశం దృష్టికి తీసుకెళ్లారు. అయినా లాభం లేకపోవడంతో ఇక సమావేశాలకు హాజరు కావడం దండగ అన్న భావనలో ఉన్నారు. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ పదకొండేదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్ధతిలోనే సాగుతోంది. నీతి ఆయోగ్ లక్ష్యాలను విస్మరించారు. ఇక్కడ జరిగే చర్చలకు పెద్దగా ప్రాధాన్యం ఉండడం లేదు. ఇదే విషయాన్ని పలువురు సిఎంలు నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు. అంతెందుకు ఒకే పన్ను విధానం అంటూ తీసుకుని వచ్చిన జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అది చూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించు కోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. ప్రజలు అనేక సందర్భాల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవ డానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. నగదు ఉపసంహరణపై ఎన్నో ఆంక్షలు పెట్టారు. ఇలాంటి వాటి వల్ల ప్రజలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇవన్నీ నీతి ఆయోగ్‌లో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చకు అవకాశం ఉండడం లేదు. మొత్తంగా పాలకులకు అధికారమే తప్ప ప్రజలు కనబడడం లేదు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది.

# ఆశాస్త్రీయంగా డివిజన్ ల విభజన.

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 5 / అక్షరం న్యూస్ – : : కొత్తగూడెం కార్పొరేషన్ లో డివిజన్ ల విభజన ఆశాస్త్రీయంగా ఉందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సుమారు 1,34,019 మంది జనాభా కలిగిన కార్పొరేషన్ లో 60 డివిజన్ లు చేయాలనే ప్రభుత్వ జీ.ఓ ప్రకారం ప్రతీ డివిజన్ కు 2200 ఓట్లు, 2400 ఓట్ల వరకు ఒక డివిజన్ చేయాలి కానీ అలా కాకుండా 2000 ఓట్ల లోపు కూడా డివిజన్ లను చేయడం జరిగిందని కొంతమంది నాయకులు వారికి అనుకూలంగా కొన్ని డివిజన్ లను, ప్రతిపక్ష నాయకులు బలంగా ఉన్న డివిజన్ లలో వేరేగా చేసి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎదురు, ఎదురుగా ఇండ్లు ఉన్నవారిని రెండు డివిజన్ లు చేశారని, గతంలో ఉన్న కొన్ని జనరల్ వార్డులను రిజర్వేషన్లు మార్చాలనే దురుద్దేశంతో ఒకే సిరీస్ ఇంటి నెంబర్లు ఉన్న డివిజన్ లను రెండు డివిజన్ లుగా చేసి రిజర్వేషన్లు మార్చేలా కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. సుజాతనగర్ లోని 42వ డివిజన్ లో నర్సింహసాగర్, వేపలగడ్డ, మంగపేట, లక్ష్మీదేవిపల్లి గ్రామాలు భౌగోళికంగా వేరు, వేరు ప్రాంతాలను కలిపి డివిజన్ చేశారని ఇది సరైన విధానం కాదన్నారు.

ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు సాయి, నున్న శివ చౌదరి, పూణెం మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు భూమి పూజ.



సంగారెడ్డి/రాయికోడ్/జూన్06 అక్షరం న్యూస్:–

ప్రజాపాలనలో భాగంగా రాయికోడ్ మండలం పిపడపల్లి గ్రామంలో గురువారం నాడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణం విషయంలో అవినీతికి తావు లేకుండా విడతల వారీగా డబ్బులను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సౌమ్య కుమారి, స్థానిక పంచాయతీ కార్యదర్శి గోపి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి సుభాష్ పాటిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బస్లింగప్ప,మాజీ ఎంపీటీసీ కృష్ణ,యువ నాయకులు ఏం.శివకుమార్, రఫీక్ మియా, స్వామి దాస్, అహ్మద్ మియా, చాలికి రాజు, మోహన్, రాజు కురుమ గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇబ్రహీం మృతి తీరనిలోటు:రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీామ్ ఖురేషి..



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 5 / అక్షరం న్యూస్ – : సేవా తత్పరుడు స్నేహశీలి ఖిద్మతే ఇన్సానియత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇబ్రహీం ఖమ్మం జిల్లా కూసుమంచి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం సమాజానికి తీరనిలోటని మంచి సేవా దృక్పథం ఉన్న యువకుడ్ని కోల్పోవడం దురదృష్టకరమని రాష్ట్ర మైనార్టీ నాయకులుఉర్దూఘర్ అధ్యక్షులు డాక్టర్ నయీామ్ ఖురేషి అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుక



చొప్పదండి /కరీంనగర్,జూన్ 05( అక్షరం న్యూస్) చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జన్మదినం పురస్కరించుకుని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేసినారు.అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 38 మంది రక్తదానం చేసి కరీంనగర్ ఆయుష్ రక్తనిధికి అందించారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్,చొప్పదండి మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం నీరజ, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి, గుర్రం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వేళ గోదావరిఖని, రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాల్లో సిపి ఆకస్మిక తనిఖీ.







జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 5 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ గారు గురువారం అర్ధరాత్రి గోదావరిఖని పట్టణంలో, రామగుండం రైల్వే స్టేషన్ ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించి రైల్వే సిబ్బంది మరియు షాప్ ల యాజమాన్యం మరియు ప్రయాణికులతో మాట్లాడారు. ప్రధానంగా శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులు చేపడుతున్న పోలీస్ పెట్రోలింగ్ తీరుతేన్నులతో పాటు, ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మద్యం షాపులు, ఇతర వ్యాపార సంస్థలు పాటిస్తున్న సమయపాలనపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.గోదావరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్, రామగుండం ఎస్ ఐ సంధ్య రాణి ఉన్నారు.

# మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





- **కోతులకు ఆహారమైన పండ్లు, కూరగాయల మొక్కలను అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున పెంచాలి..**
- **జాతీయ రహదారులు, కెనాల్స్ ల వెంట పెద్ద ఎత్తున అవెన్యూ ప్లాంటేషన్ కు ప్రణాళిక..**
- **వన మహోత్సవం కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 5 ౦అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద నిర్దేశించుకున్న లక్ష్యం మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టి, పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరెట్ కాన్ఫరెన్స్ హాల్లో వన మహోత్సవం కార్యక్రమంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నేడు జిల్లాలో అనేక చోట్ల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు అర్బన్ పార్క్, ఇతర పల్లె ప్రకృతి వనాలలో ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో తగ్గించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం ప్రభుత్వం వన మహోత్సవం క్రింద 35.32 లక్షల మొక్కలు నాటే లక్ష్యం నిర్దేశించారని అన్నారు. ప్రతి శాఖల వారు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. గత 10 సంవత్సరాలలో నాటిన మొక్కలు, వాటి సర్వేయల్ రేట్ వివరాలతో కూడిన నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జూన్ నెలలో ముందస్తుగా మొక్కలు నాటేందుకు సైట్ లను జియో కోఆర్డినేట్స్ తో కలిపి గుర్తించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద నర్సరీలలో పెంచిన మొక్కలను వనమహోత్సవం క్రింద నాటాలని అన్నారు. మనం ఏ ప్రాంతంలో ఎటువంటి మొక్కలు నాటితే సర్వేయల్ రేట్ అధికంగా ఉంటుందో ప్రణాళికాబద్ధంగా చేయాలని అన్నారు. గత మూడు సంవత్సరాలలో ఎక్కడ ప్లాంటేషన్ చేశాము అక్కడ చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటడం, మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోతుల బెడద కారణంగా అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలు పెద్ద ఎత్తున పెంచాలని, జాతీయ రహదారులు, సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కెనాల్స్, ఇతర నీటిపారుదల ప్రాజెక్టు కెనాల్స్ స్థలంలో మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అనుకూలంగా ఉన్న స్థలంలో మంకీ ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్ల నివారణకు క్లాత్ బ్యాగ్ వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ వనమహోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, క్లాత్ బ్యాగులను ఆవిష్కరించారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని కలెక్టర్ మొక్కలు నాటారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి...





- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**
- **భూ భారతి సర్వే వేగవంతం చేయాలి..**
- **ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, భూ భారతి సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 5 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్, వైరా ఏరియా ఆసుపత్రి, ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు, పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు అవడానికి వీలులేదని అన్నారు. అనంతరం భూ భారతి సర్వే పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపడుతున్న ఎర్రుపాలెం మండలం ములుగుమాడు లో సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఇంతవరకు జరిగిన సర్వే పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియ నిర్ణీత సమయంలో



పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## లోకేశ్ కనగరాజ్‌తో అమీర్ చిత్రం


### ధృవీకరించిన బాలీవుడ్ స్టార్



బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ప్రస్తుతం ఆయన చిత్రం 'సితారే జమీన్ పర్' ప్రమోషన్స్‌ల్లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా తాజాగా అమిర్ ప్రెస్ మీట్‌ల్లో పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన తదుపరి చిత్రాల గురించి కూడా మాట్లాడారు.. ఓ విలేకరి 'పీకే 2' గురించి ప్రశ్నించగా.. 'అది కేవలం ప్రచారం మాత్రమే. ఆ ప్రాజెక్టు గురించి నాకు ఎలాంటి సమాచారం లేదు. 'దాదా సాహెబ్ ఫాల్కే' పై సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నాం. తప్పకుండా సినిమా చేస్తాం. రాజ్ కుమార్ హిరాణీ, నేను ఆ పనిలోనే ఉన్నాం. 'మహాభారతం' పై సినిమా చేయాలని నా 25 ఏళ్ళ కళ. అది కేవలం సినిమా మాత్రమే కాదు. దానిని ఒక యజ్ఞంలా ఎంతో క్రమశిక్షణతో చేయాలి. అందుకు అనుగుణంగా సన్నాహాలు జరుగుతున్నాయి. నా కల నెరవేరుతుందో, లేదో తెలియదు. చూడాలి' అని తెలిపారు. లోకేష్ కనగరాజ్ తో మూవీ గురించి అడగగా..అవును నిజమే.. మేమిద్దరం ఓ సినిమా చేస్తున్నాం. ప్రస్తుతం దాని పనుల్లోనే బిజీగా ఉన్నాం. సూపర్ హీరో జానర్లో ఈ కథ ఉంటుంది. భారీ స్థాయిలో యాక్షన్ మూవీగా రాబోతుంది. వచ్చే ఏడాది జూన్ తర్వాత దీనిని పట్టాలెక్కించాలనుకుంటున్నాం. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ గురించి ఇంతకు మించి ఏమీ చెప్పలేను. రెండేళ్ల తర్వాత దీని గురించి చర్చించుకుందాం' అని అమీర్ కుండబద్దలు కొట్టాడు. ఆమిర్ ఖాన్, కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు- గత ఏడాది నుంచి వార్తలు వైరలవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ- ఇచ్చాడు మిస్టర్ ఫర్‌ఫెక్ట్. భవిష్యత్‌లో లోకేష్‌తో సినిమా ఉండబోతుందని కన్ఫర్మ్ చేశాడు. ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్.. లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయబోతున్నట్లు- అధికారికంగా ధృవీకరించారు. ఇది ఒక భారీ యాక్షన్ సినిమా అని, 2026లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. 'సితారే జమీన్ పర్' సినిమా విడుదలైన తర్వాత లోకేష్ కనగరాజ్ సినిమానే తన తొలి ప్రాజెక్ట్ అని ఆమిర్ ఖాన్ క్లారిటీ ఇచ్చాడు. ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## అనుష్కను చూస్తూ కిందపడ్డ వాహనదారులు

### వేదం పోస్టర్‌పై నెట్టింట వైరల్




టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అనుష్క గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. మామూలుగా ఒక హీరోయిన్ కెరీర్ మహా అయితే పదేళ్లు ఉంటుంది. గట్టిగా నిలుపు కుంటే మరో 5 ఏళ్లు వేసుకున్న 15 ఏళ్లు. కానీ.. అనుష్క మాత్రం దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఉంది. ఉండటమే కాదు.. ఇప్పటికీ అంతే క్రేజ్.సరిగ్గా 2005లో 'సూపర్' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇచ్చి.. ఫస్ట్ సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత మళ్లీ అనుష్క వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ల మీద హిట్లు- కొడుతూ తిరుగులేని క్రేజ్ సంపాదించుకుంది. అయితే కెరీర్ పీక్స్‌లో ఉండగా పాత్రల విషయంలో హీరోయిన్ లు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ అనుష్క తన కెరీర్‌లో కొన్ని రిస్కీ పాత్రలు కూడా చేసింది. అందులో ఆమె 'వేదం' చిత్రంలో చేసిన వేశ్య పాత్ర ఒకటి.

దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా రిలీజ్ అయి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. దీంతో రీసెంట్ ఈ మూవీ రిలీజ్ టైం లో జరిగిన సంఘటన ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే వేదం సినిమా ప్రమోషన్ కోసం అనుష్క పసుపు చీర కట్టుకొని వెనక్కి తిరిగి చూస్తున్న స్టిల్స్ తెగ వాడేశారు. పలు చోట్ల హోర్డింగ్ కూడా పెట్టారు. అయితే పంజాగుట్ట సర్కిల్ లో కూడా అనుష్క వెనక్కి తిరిగి చూస్తున్న ఫొటోని చాలా పెద్దగా పెట్టారట. అయితే అనుష్కని చూస్తూ వాహనదారులు యాక్సిడెంట్ల బారిన పడడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. దాదాపు 40 మైనర్ యాక్సిడెంట్స్ జరగడంతో పోలీసులు ఏఃఈ అధికారులతో కలిసి అనుష్క హోర్డింగ్ ని తొలగించారట. ప్రజంట్ ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది.

# రొటీన్ గ్యాంగ్‌స్టర్ మూవీ థగ్‌లైఫ్

### మణిరత్నం లెవల్‌ను అందుకోలేక పోయిన కథ

కమల్ హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన నాయకన్ సినిమా దాదాపు 38 ఏళ్ల క్రితం విడుదలై సూపర్ హిట్ అయింది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి థగ్ లైఫ్ అనే సినిమాను రూపొందించారు. త్రిష, అభిరామి హీరోయిన్‌లుగా, శింబు, జోజూ జార్జ్ వంటి వారు ఇతర కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాను స్వయంగా కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. తెలుగులో ఈ సినిమాను నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి విడుదల చేశారు. నాయకన్ కంటే ఇది ఉత్తమ సినిమా అని కమల్ హాసన్ పేర్కొనడంతో అందరి దృష్టి ఈ సినిమాపై పడింది. తన అన్న మాణిక్యం (నాజర్)తో కలిసి రంగరాయ శక్తి రాజు (కమల్ హాసన్) ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్‌గా ఒక గ్యాంగ్‌ను నడుపుతూ ఉంటాడు. సదానంద్ (మహేష్ మంజ్రేకర్) గ్యాంగ్‌తో గ్యాంగ్ వార్ నడుస్తూ ఉంటుంది. ఇలాంటి ఒక సందర్భంలో సదానంద్, శక్తి రాజు గ్యాంగ్‌ను పట్టించే ప్రయత్నం చేస్తాడు. అయితే, శక్తి రాజు ఒక చిన్నారిని (శింబు) కవచంగా ఉపయోగించి తప్పించుకుంటాడు. ఆ రోజు నుంచి ఆ చిన్నారి అమర్‌ను సొంత కొడుకులా పెంచుతాడు. అయితే, ఒకసారి జరిగిన దాడిలో శక్తి రాజు అమర్‌పై అనుమానం వ్యక్తం చేస్తాడు. అదే సమయంలో, తన తండ్రిని చంపింది శక్తి రాజేనని తెలుసుకున్న అమర్, శక్తి రాజును ఒక లోయలోకి తోసేస్తాడు. చనిపోయాడు అనుకుని తిరిగి వచ్చి అతని సామ్రాజ్యం అంతటినీ తన కంట్రోల్లోకి తెచ్చుకుంటాడు. రెండేళ్ల తర్వాత తిరిగి వచ్చిన శక్తి రాజు మళ్ళీ తిరిగి తన సామ్రాజ్యాన్ని దక్కించుకున్నాడా? తన భార్య లక్ష్మి (అభిరామి), కూతురు మంగా? ఏమయ్యారు? చిన్నప్పుడే తప్పిపోయిన అమర్, చంద్ర మళ్లీ కలిసారా? చివరికి ఏం




జరిగింది? అనేది బిగ్ స్క్రీన్ కథ.


నిజానికి ఇలాంటి కథలు మనం గతంలో ఎన్నో సినిమాలలో చూశాం. ఇందులో కూడా అలాంటి గ్యాంగ్‌స్టర్ డ్రామాతోనే కథను నడిపించే ప్రయత్నం చేశాడు దర్శకుడు మణిరత్నం. ఒక గ్యాంగ్‌స్టర్, ఒక చిన్న కుర్రాడి కారణంగా ప్రాణాలు కాపాడుకుని, అతన్ని తనతో పాటు పెంచుకుంటూ ఉంటాడు. కొన్నాళ్లకు చాకులా తయారైన ఆ కుర్రాడు, గ్యాంగ్‌స్టర్ మీద తిరగబడతాడు. చివరికి వారిద్దరిలో ఎవరు మిగిలారు అనే లైన్‌తో ఇప్పటికే మనం ఎన్నో సినిమాలు చూశాం. ఈ సినిమాను కూడా దాదాపు అదే లైన్‌తో రాసుకున్నాడు మణిరత్నం. దానికి కాస్త ఫ్యామిలీ ఎమోషన్స్ టచ్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. నిజానికి ఈ ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా గ్యాంగ్‌స్టర్ డ్రామాలో సరిగ్గా మిక్స్ అవ్వకపోవడంతో, ఇది ఒక సంపూర్ణమైన మణిరత్నం సినిమా ఫీలింగ్ కలగదు. ప్రేక్షకులందరూ చాలా హైప్‌తో సినిమా థియేటర్‌కు వస్తే, అది ప్రేక్షకులను పూర్తిగా కనెక్ట్ చేయలేకపోయింది. నిజానికి కమల్ హాసన్ లాంటి హీరోలు ఇలాంటి కథలు ఒప్పుకోవడం కాస్త ఇబ్బందికర అంశం. ఎందుకంటే, ఒకపక్క ఫ్యామిలీ మ్యాన్‌గా ఉంటూనే, మరోపక్క ఒక అఫైర్ నడుపుతూ ప్రేమాయణం సాగించేలాంటి పాత్రలో కమల్ హాసన్ కనిపించాడు. తెలుగులో వచ్చిన ఎన్నో గ్యాంగ్ స్టార్ డ్రామా సినిమాలు దాదాపు ఇదే లైన్లో సాగుతూ ఉంటాయి. కొత్తదనం ఆశించి ఈ సినిమాకి వెళితే మాత్రం ప్రేక్షకుడు నిరాశ చెందక తప్పదు. నటనలో ఆయన లోకనాయకుడనే మాటకు నిజమైన నిదర్శనంగా ఈ సినిమా నిలుస్తుంది. త్రిష స్క్రీన్ మీద కనిపించిన ప్రతిసారీ చూపు తిప్పుకోకుండా చేసింది. అభిరామి నటన ఎమోషనల్‌గా బాగా వర్కౌట్ అయింది. ఇక జోజూ జార్జ్, నాజర్ సహా మిగతా పాత్రధారులు అందరూ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.

# హరిహర వీర మల్లు మరోమారు వాయిదా?

### విజువల్ ఎఫెక్ట్ పనులు అసంపూర్తితో నిర్ణయం

ఈ నెల 12న రావాల్సిన 'హరిహర వీర మల్లు' వాయిదా పడినట్టే కనిపిస్తోంది! విజువల్ ఎఫెక్ట్స్ పనులు పూర్తి కాకపోవడంతో మరోమారు సినిమాని వాయిదా వేయాలని నిర్ణయించారు. కొత్త తేదీ ఖరారుపై ప్రస్తుతం చిత్రబృందం కసరత్తులు చేస్తోంది. వచ్చే నెలలో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తేదీపై స్పష్టత వచ్చిన వెంటనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించనుంది. ఐదేళ్ల కిందట మొదలైన ఈ సినిమా, సుదీర్ఘకాలం సెట్స్‌పైనే ఉంది. ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది. 12న విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, ఆ మేరకు ప్రచార కార్యక్రమాల్ని నిర్వహించింది. అయితే . పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎమ్.రత్నం సమర్పకులు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ చిత్రానికి కీరవాణి స్వరకర్త.

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఓజీ' చిత్రీకరణ వడివడిగా సాగుతోంది. ఇటీవలే ముంబయి షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం గురువారం నుంచి విజయవాడలో చిత్రీకరణ చేసుకోనుంది. ఈ షెడ్యూల్‌తోనే సినిమా పూర్తి కానున్నట్టు సమాచారం. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు ఇటీవలే నిర్మాత అధికారికంగా ప్రకటించారు.




# పర్యావరణ విధ్వంసం ఆగేదెప్పుడు?

న్యూఢిల్లీ,జూన్5 ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటు న్నా....ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శతృవుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కొతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరిక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులను మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు.

## రామోజీ ఫిలిం సిటీలో అగ్రతారల సందడి

**ఎన్టీఆర్, ప్రభాస్ మూవీల చిత్రీకరణ**







రామోజీ ఫిల్మ్ సిటీలో సినిమాల చిత్రీకరణ హంగామా మళ్లీ మొదలయ్యింది. ప్రస్తుతం ప్రభాస్, ఎన్టీఆర్‌లు ఆర్ఎఫ్‌సీలో షూటింగ్‌లతో బిజీబిజీగా గడుపుతున్నారు. భారీ అంచనాలున్న పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ చిత్రం ముందు వరుసలో ఉంటుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ అధికారికంగా మొదలైంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో భాగంగానే ఎన్టీఆర్‌తో పాటు- 2000 మంది జూనియర్ ఆర్టిస్ట్‌లతో ఈ చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. పీరియాడిక్ మాస్ యాక్షన్ కథతో రూపొందుతున్న ఈ సినిమాకి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తున్నట్లు- సమాచారం. కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జూన్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'సలార్', 'కల్కి2898ఏడీ' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరు మీదున్నారు అగ్రకథానాయకుడు ప్రభాస్. ప్రస్తుతం ఆయన తన తదుపరి సినిమాల చిత్రీకరణల్ని పరుగులు పెట్టిస్తున్నారు. ప్రభాస్ ప్రధాన పాత్రలో హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఫౌజీ' (వర్కింగ్ -టైటిల్). 1940ల కాలం నాటి కథతో వార్ డ్రామాగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రంతోనే ఇమాన్వి కథానాయికగా పరిచయం అవుతోంది. తాజాగా ఈ సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలను ఆర్ఎఫ్‌సీలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభాస్‌పై టింబర్ డిపో నేపథ్యంలో సాగే సన్నివేశాలను తీర్చిదిద్దుతున్నారు. చారిత్రక అంశాలతో ముడిపడిన ఈ సినిమాలో మిథున్ చక్రవర్తి, జయసుధ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## పళని మురుగన్‌ను దర్శించుకున్న సూర్య



కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య పళని మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నాడు. గురువారం ఉదయం పళనికి వెళ్లిన సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ మురుగన్‌ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకముందు సూర్య రాకతో ఆలయ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.
రెట్రో సినిమా తర్వాత సూర్య తన తదుపరి చిత్రం వెంకీ అట్లూరితో చేస్తున్న విషయం తెలిసిందే. 'సూర్య 46 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఈ సందర్భంగానే సూర్య స్వామివారి ఆశీస్సులు తీసుకోవడానికి ఆలయాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది. ఆలయానికి వచ్చిన సూర్య క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ఆయన లుక్ వైరల్‌గా మారింది. సూర్య 46 షూటింగ్ జూన్ 9న స్టార్ట్ కాబోతున్నట్లు- సమాచారం. ఈ చిత్రంలో సూర్య సరసన మమితా బైజు కథానాయికగా నటిస్తున్నారు. అంతేకాకుండా, రవీనా టాండన్ మరియు రాధిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# వార్మప్ మ్యాచ్‌లో రికెల్టన్ అర్ధశతకం

2025లో మెరిసిన ముంబై ఇండియన్స్ ఆటగాడు ర్యాన్ రికెల్టన్, ఇప్పుడు %×జజ% వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (%ఔజ%) ఫైనల్ 2025కి ముందు జింబాబ్వేతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అద్భుతంగా అర్ధశతకం సాధించి ప్రోటీస్ జట్టుకు అతను ఎంత కీలకమో మరోసారి రుజువు చేశాడు. ఐపీఎల్‌లో తొలి సీజన్‌నే ఆడుతూ ?1 కోటి విలువైన రిక్రూట్‌గా ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ ఆర్డర్‌ను నడిపించిన రికెల్టన్, మొత్తం 14 మ్యాచ్‌లలో 388 పరుగులు చేసి మూడు అర్ధశతకాలు సాధించాడు. అత్యధికంగా 62లి స్కోరు నమోదు చేసిన ఈ ఎడమచేతి ఆటగాడు, 30 సగటుతో 150 స్ట్రైక్ రేట్‌తో ఆటను చక్కగా మలచాడు. ఈ %ఖ్రూా% ఫామ్‌ను కొనసాగిస్తూ, లార్డ్స్‌లో జింబాబ్వేపై జరిగిన వార్మప్ మ్యాచ్‌లో కూడా అర్ధశతకంతో మెరిశాడు. ప్రారంభ ప్రారంభంలో క్యాన్ డ్రాప్ అయినా, ఆ ఆనందాన్ని సద్వినియోగం చేసుకున్న రికెల్టన్ 62 పరుగులతో తన నైపుణ్యంతో సమర్థించుకున్నాడు. 28 ఏళ్ల ఈ యువ ఆటగాడు ఇప్పుడు లార్డ్స్‌లో జరగబోయే %ఔజ% ఫైనల్‌కి



దక్షిణాఫ్రికా కంపెనీ ఓపెనర్‌గా భారీ బాధ్యతను భుజాలపై వేసుకుంటున్నాడు. జూన్ 11 నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే ఈ పలు ఆశల పోరులో ప్రోటీస్ తమ తొలి టైటిల్ గెలవాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆస్ట్రేలియా గత సారి భారత్‌ను ఓడించి టైటిల్ గెలుచుకున్న నేపథ్యంలో, టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో బరిలోకి దిగుతోంది. దక్షిణాఫ్రికా తన తుది సన్నాహకాల్లో భాగంగా క్రికెట్ దిగ్గజం స్టువర్ట్ బ్రాడ్‌ను కన్సల్టెంట్‌గా నియమించింది. 2023లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన బ్రాడ్, జూన్ 9న లార్డ్స్ వేదికగా ప్రోటీస్ శిక్షణ శిబిరానికి హాజరయ్యే విధంగా ఏర్పాట్లు జరిగాయి. అతని విలువైన అనుభవం, ముఖ్యంగా టెస్ట్ ఫార్మాట్‌లో 600కి పైగా వికెట్లు తీసిన బ్యాక్‌గ్రౌండ్ దృష్ట్యా, కెప్టెన్ టెంబా బావుమా సారథ్యంలో ఆస్ట్రేలియాపై విజయాన్ని సాధించేందుకు కీలకంగా మారనుంది. ఈలా %ఖ్రూా%లో మంచి ఫామ్‌తో రికెల్టన్, అలాగే బ్రాడ్ వంటి అనుభవజ్ఞుల మద్దతుతో ఫైనల్‌లో దక్షిణాఫ్రికా జట్టు తన స్థాయిని చాటేందుకు సిద్ధమవుతోంది.

## బెంగళూరు తొక్కిసలాటకు కారణం ఆ ప్రచారమేనా?

ఐపీఎల్ 2025 ట్రోఫీ గెలిచిన మరుసటి రోజు బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీతో పాటు భారీ సన్మానం ఏర్పాటు చేసింది. అయితే తొక్కిసలాట జరిగి భారీగా ప్రాణనష్టం జరగడంతో ఇది కాస్తా రసాభాసగా మారింది. 11 మంది ప్రాణాలు తీసిన ఈ ఘటనకు కారకులెవరు, పోలీసులా లేక ప్రభుత్వమా లేక ఆర్సీబీ యాజమాన్యమా..అసలేం జరిగింది. ఐపీఎల్ 2025 ట్రోఫీని 18 ఏళ్ల నిరీక్షణ అనంతరం ఎట్టకేలకు ఆర్సీబీ గెల్చుకుంది. దాంతో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ భారీ సన్మాన సభ ఏర్పాటు చేసింది. తమ అభిమాన క్రికెటర్లను చూసేందుకు లక్షలాదిగా అభిమానులు స్టేడియంకు పోటెత్తారు. దాంతో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోగా మరో 50 మందికి గాయాలయ్యాయి. ఇంతటి విషాదానికి కారణాలేంటని ప్రశ్నించుకుంటే చాలానే విన్పిస్తున్నాయి. ముఖ్యంగా ఓ ఫేక్ ప్రచారం కూడా తొక్కిసలాటకు కారణంగా తెలుస్తోంది. అంతేకాకుండా ఆటగాళ్లతో బస్ పరేడ్ రద్దు కావడం కూడా ఓ కారణం కావచ్చని అంచనా. వాస్తవానికి బెంగళూరు విధాన సౌధ నుంచి స్టేడియం వరకు ఓపెన్ బస్ పరేడ్ ఉంటుందని ఆర్సీబీ ప్రకటించింది. అయితే వర్షం కారణంగా పరేడ్ రద్దయింది. దాంతో అభిమాన ఆటగాళ్లను ఎలాగైనా చూడాలనే కోరికతో స్టేడియంకు పోటెత్తారు. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం సామర్థ్యం కేవలం 35 వేలు. కానీ దాదాపు 3 లక్షల మంది చేరుకుని ఉంటారని అంచనా. ఈ స్టేడియంకు మొత్తం 13 గేట్లు ఉంటే 9, 10 గేట్లను బెంగళూరు క్రికెట్ అసోసియేషన్‌కు రిజర్వ్ చేశారు. ఇక 5,6,7 గేట్ల నుంచి ఎంట్రీ ఇచ్చారు. 7వ నెంబర్ గేట్ నుంచి ఆటగాళ్ల వ్యూ బాగా కన్పిస్తుంది. దాంతో అభిమానులంతా అదే గేట్ కు చేరుకున్నారు. కేవలం పాస్ ఉన్నవారికే అనుమతి ఉంటుంది.

# సీఎం, డిప్యూటీ సీఎంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు!

18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఆర్సీబీ ట్రోఫీ గెలిచింది. దీంతో బెంగళూరులోని విధాన సౌధా, చిన్నస్వామి స్టేడియంలో వేడుకలు నిర్వహించారు. ఈ సెలబ్రేషన్స్ చూసేందుకు ఆర్సీబీ అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఈ విజయోత్సవం విషాదంగా మారింది. స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించారు. ఈ భయంకరమైన విషాదం నేపథ్యంలో ఇప్పటివరకు ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదు. సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , డీకే శివకుమార్ సహా కెఎస్సిఎ అధికారులపై కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రజల్లో ఉన్న ఎమోషన్‌ను రాజకీయ లబ్ధి కోసం వాడుకునేందుకు విధాన సౌధ ముందు %=జదీ% ఆటగాళ్లను సత్కరించడం, చిన్నస్వామి స్టేడియంలో వారి విజయాన్ని జరుపుకోవాలనే తొందరపాటు నిర్ణయం, సరైన భద్రతను నిర్లక్ష్యం చేయడం వలన సుమారు 11 మంది మరణించారు. 30 మందికి పైగా గాయపడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషాదానికి కారణమైన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి



డి.కె. శివకుమార్, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డు ఆఫీస్ బేరర్లు మరియు ఇతరులపై భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 106 కింద కేసు నమోదు చేసి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. తొక్కిసలాట విషాదం నేపథ్యంలో న్యాయవాది నటరాజ శర్మ కూడా ఈరోజు మధ్యాహ్నం 12.30 గంటలకు విధానసౌధ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నారు. ఈ కేసుకు సంబంధించి బెంగళూరులో హోంమంత్రి డాక్టర్ జి. పరమేశ్వర ఒక ప్రకటన చేస్తూ తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించిందని ఆయన అన్నారు. ఈ తొక్కిసలాటలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ ఘటనలో 56 మంది గాయపడి చికిత్స పొందుతున్నారు. వీరిలో 46 మంది చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యారు. మిగిలిన 10 మందికి చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

## నచ్చితే గుండెల్లో పెట్టుకుని పూజించుకోండి..

11 మందిని బలితీసుకున్న బెంగుళూరు తొక్కిసలాట.. మనకేమని సందేశం ఇచ్చినట్టు..? పదేళ్లయినా నిండని పసివాడు మృతదేహమై కనిపిస్తే అతడి కుటుంబానికి ఎదురయ్యే దుఃఖానికి ఏమని ఖరీదు కట్టగలం..? విజయోత్సవాలు కాస్తా విషాదాంతాలుగా మారడాన్ని, అభిమానాలే ఆయుష్షు తీసుకోవడాన్ని ఏమని అర్థం చేసుకోగలం..?అహ్మదాబాద్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ గెలిచి.. టైటిల్ కొట్టి.. అదే జోష్‌లో ట్రోఫీ నెత్తిన పెట్టుకుని తొలిసారి బెంగళూరుకు వచ్చిన ఆర్సీబీ టీమ్‌కి సన్మాన కార్యక్రమం.. వేదిక బెంగళూరు చిన్నస్వామి స్టేడియం. చివరికది పెను విషాదంగా మారి 11 మంది అభిమానుల సంతాప సభ ఔతుందని ఎవరనుకున్నారు? 50 మంది స్ట్రెచర్ల మీద ఆస్పత్రికి తరలివెళ్తారని ఎవరనుకున్నారు?ఎన్నో పరాభవాలు చూశాక%ొ్% 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత తమ అభిమాన జట్టు టైటిల్ కొట్టిందంటే ఆ కిక్కే వేరు. సెలబ్రేట్ చేసుకుని తీరాల్సిన సంబరమే అది. కానీ.. అక్కడుండాల్సిన కనీస విచక్షణ ఏమైనట్టు? గేట్లు బద్దలయ్యేలా దూసుకెళ్లి లాఠీచార్జికి సైతం లొంగనంత సాహసం ఎవరు చేయమన్నట్టు? ఒక్కో మృతుడి కుటుంబానికీ 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది కన్నడ ప్రభుత్వం. పరిహారాలెలాగూ వస్తాయి.. పోయిన ప్రాణాలు తిరిగి రావుగా?సినిమా రిలీజులు కూడా అభిమానుల చావును కోరుకుంటే దాన్నేమనాలి? తమ ఆరాధ్య నటుడి సినిమా ఫస్ట్‌డే ఫస్ట్ షో చూద్దామని ఆశపడ్డ ఒక చిన్నోడు, తొక్కిసలాటకు చిక్కి, ఇప్పుడు జీవచ్ఛవంలా మారాడు. మొన్నీమధ్యే బిగ్‌బాస్ ఫేమ్ ఒకరు టైటిల్ గెల్చుకున్న ఆనందంలో ఊరేగింపు చేసుకుంటే అతగాడి అభిమానుల ఓవరాక్షన్ మిగతావాళ్లకు ప్రాణాంతకంగా మారింది. అతిభక్తితో మితిమీరిన విశ్వాసాలతో స్వామీజీల ఆశీర్వాదాల కోసం ఎగబడ్డప్పుడు కూడా తొక్కిసలాట ట్రాజెడీలే క్షయిమాక్సులౌతాయి. రాజకీయ పార్టీల ప్రచార సభలకు, సినిమా ఆడియో ఫంక్షన్లకు వెళ్లి తిరిగొస్తున్నప్పుడు రోడ్డుప్రమాదాల్లో పోయే ప్రాణాలు కూడా విలువ కట్టలేనివే!సినిమా సెలబ్రిటీలు, క్రికెటర్లు అంటే ఎందుకంత మోజు? ఎదురుగా లక్షలాది మంది కనిపిస్తున్నా చంటిపిల్లలు, కుక్కపిల్లలతో వస్తారా? క్రికెట్‌ను క్రికెట్‌లాగే చూడాలి. కిక్కు కావాలంటే కేరింతలు కొట్టాలి.. అల్లరి చేయాలి. అంతేగానీ అర్ధరాత్రి అపరాత్రీ చూసుకోకుండా ఎగేసుకుంటూ పోతే ఇదిగో ఇవేగా పర్యవసానాలు?ఇలా వెర్రెక్కిపోయే పిచ్చి అభిమానుల్లో ఎదిగీ ఎదగని కుర్రాళ్లున్నట్టే%ొ్% బాగా చదువుకున్నవాళ్లు, అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసేవాళ్లు కూడా ఉండడం ఒక విషాదం. మనం ఇలా పిచ్చిగా అభిమానించడం వల్లే వాళ్ల పాపులారిటీలు పెరిగి సెలబ్రిటీలౌతారు. అభిమాన హీరోల ప్రతీ మూమెంట్‌ను సెలబ్రేట్ చేసుకోబోయి మనమే ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నాం. మన అత్యుత్సాహాలే మన పాలిట మృత్యువులౌతున్నాయా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

## నీతి ఆయోగ్ చర్చల ప్రభావం ఎంత?

**ఏటా మొక్కుబడిగా సమావేశాలు**

**సిఎంల అభ్యర్థనలపై చర్యలు శూన్యం**

న్యూఢిల్లీ,జూన్5 ప్రధానమంత్రి మోడీ సమక్షంలో... ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ భేటీలో పలు అంశాలపై చర్చ జరగడం అటుంచితే..పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కాలేదు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చక్కగా ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం అన్నది ఉమ్మడిగా నిర్ణయించి ముందుకు సాగాల్సి ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించడం లేదు. నీతి ఆయోగ్‌లోనూ ప్రధాని ప్రసంగానికే పెద్దపీట వేస్తున్నారు. హాజరైన సిఎంలు ప్రస్తావించిన అంశాలపై చర్చించడం లేదా, తదుపరి చర్యలు కానరావడం లేదు. మొత్తంగా దేశంలో కేంద్రంలో ఏ పార్టీ అధికారం లో ఉన్నా సమావేశాలు, చర్చలు అన్నవి తూతూ మంత్రంగా సాగుతున్నాయి. సమావేశాలు, చర్చలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా సాగుతున్నాయి. అనేక సందర్భాల్లో నీతి ఆయోగ్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ సమస్యలపై నేరుగానే ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల సమస్యలను దేశం దృష్టికి తీసుకెళ్లారు. అయినా లాభం లేకపోవడంతో ఇక సమావేశాలకు హాజరు కావడం దండగ అన్న భావనలో ఉన్నారు. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ పదకొండేదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్ధతిలోనే సాగుతోంది. నీతి ఆయోగ్ లక్ష్యాలను విస్మరించారు. ఇక్కడ జరిగే చర్చలకు పెద్దగా ప్రాధాన్యం ఉండడం లేదు. ఇదే విషయాన్ని పలువురు సిఎంలు నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609